వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

సోమవారం 24, జులై, 2023 | 16 పేజీలు


## పడిగాపురం గ్రామస్తులకు కాజ్వే ప్రమాదకరం!



16లో.. జంపన్నవాగుపై ఉధృతంగా ప్రవహిస్తున్న పడిగాపురం కాజ్వే



2 లో..

## సిఎంఆర్ బియ్యం సేకరణలో ఎఫ్.సి.ఐ కొర్రీలు

ఆందోళనలో రైస్ మిల్లర్లు

రాష్ట్రంలో 3500 మిల్లులు

మిల్లింగ్ చేయనివ్వని ఎఫ్.సి.ఐ

రెక్వైరీమెంట్ లేకనే ర్యాక్‌లు కొరత

నష్టాల బాటలో రైస్ మిల్లర్ల యజమానులు

రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా బియ్యం తీసుకోవాలి

ములుగు జిల్లా రైస్ మిల్లర్ల యజమానులు

## అడవిలో అమ్ములపొది గుట్టురట్టేనా?



2లో...

పకడ్బందీగా పద్మక్కను అరెస్టు చేసిన ఎన్ఐఏ పోలీసులు?

ఆర్కే భార్య డైరీ ఆధారంగానే అసలు కథ చిక్కిందా?

పీఎల్‌జీఏ ఉత్సవాలకు ముందుగానే బుల్లెట్ల దెబ్బ

దడ పుట్టించిన ఛత్తీస్‌ఘడ్ ఎదురుకాల్పుల సంఘటన

2019 నుండి నడిచిన గూఢచారి రహస్యం గుట్టురట్టు

తీగ లాగితే డొంక కదిలిన చందంగా ఆ డైరీ రహస్యాలు

ఈ నెల 28 నుండి ఆగష్టు 4 వరకు పీఎల్‌జీఏ ఉత్సవాలు

మేడారం, ప్రభాతవార్త : అడవిలో అమ్ములపొది గుట్ట రట్టైందా .. అనే విధంగా ఆ రెండుసంఘటనలు దారి తీశాయి. తెలంగాణ రాష్ట్రషానికి సరిహద్దుల్లో శనివారం జరిగిన పోలీసులకు మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పుల సంఘటన కలకలం రేపింది. మావోయిస్టులు పీఎల్‌జీఏ ఆవిర్భావ ఉత్సవాలను నిర్వహించాలని నిర్ణయించుకుని పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.



2 లో..

## స్మార్ట్ సిటీ అంటే ఇదేనా?

చిరు వానకు చెరువును తలపిస్తున్న డివిజన్లు

పర్యవేక్షణకే పరిమితమవుతున్న బల్దియా అధికారులు

పట్టించుకోని స్థానిక ప్రజాప్రతినిధులు

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

గ్రేటర్ హైదరాబాద్ మహానగరం తర్వాత గ్రేటర్ వరంగల్ పట్టణమే పెద్ద నగరం అని బల్దియా అధికారులు ప్రజాప్రతినిధులు గొప్పలు చెప్పకుంటారు. ఈ పట్టణాన్ని అందమైన పట్టణంగా(స్మార్ట్ సిటీ)గా తీర్చిదిద్దుతామని స్థానిక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హామీల మీద హామీలు ఇచ్చారు. కానీ ఇక్కడ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. పట్టణంలోని పలు డివిజన్లలో పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైంది.

## చెరువులను తలపిస్తున్న ప్రధాన రహదారులు



వరినాట్లు వేసి నిరసన తెలిపిన యూత్ కాంగ్రెస్ రోడ్లు బాగు చేసి బాధలను తీర్చాలని డిమాండ్

కాటారం, ప్రభాతవార్త : అధిక లోడ్‌లతో ఇసుక, బొగ్గు లారీల ద్వారా ప్రధాన రహదారులన్నీ గుంతలుగా మారి చెరువులను తలపిస్తున్నాయని, దీంతో అనేకమంది ప్రయాణీకులు ప్రమాదాల భారీన నిత్యం పడుతున్నారని యూత్ కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు.



కూడా చైర్మన్ సుందర్ రాజు యాదవ్

కమలాపూర్ జూలై22 ప్రభాతవార్త: కమలాపూర్ మండల కేంద్రంలోని గౌడ కమ్యూనిటీ హాల్, పద్మశాలి కమ్యూనిటీ హాల్, మార్కండేయ భవనం, పెద్దమ్మ గుడి నిర్మాణ పనులను రెండు నెలలు నిర్మాణాలు పూర్తి చేయాలని కుడా చైర్మన్ సుందర రాజు యాదవ్ కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ మేరకు ఆయా నిర్మాణాలను ఆదివారం కోటి 70 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న




## సిఎంఆర్ బియ్యం సేకరణలో ఎఫ్.సి.ఐ కొర్రీలు

**ములుగు, జూలై 23, ప్రభాతవార్త :**

కస్టం మిల్లింగ్ రైస్ ను తీసుకోవడంలో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పెడుతున్న కొర్రీలతో రైస్ మిల్లర్లు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. సిఎంఆర్ బియ్యం సేకరణలో భారత ఆహార సంస్థ కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర స్థాయిలో ఆరోపిస్తుంది. ఇటీవల హైదరాబాద్‌లో రైస్ మిల్లర్లు, ఎఫ్‌సిఐ అధికారులు, సివిల్ సప్లై కార్పోరేషన్ శాఖ మంత్రి గంగుల కమలాకర్‌తో జరిగిన సమావేశంలో మిల్లర్లు తమ ఆవేదనను వెలిబుచ్చారు. ఎఫ్‌సిఐ పరిస్థితి ఇలాగే ఉంటే మిల్లులు మూతపెట్టాల్సిన పరిస్థితి నెలకొంటుందని రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు ముక్తకంఠంతో పేర్కొన్నారు. ములుగు జిల్లా నుండి అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్ ఆదేశం మేరకు జిల్లా నాయకులు వాసుదేవ రెడ్డి ములుగు జిల్లాలలో మిల్లర్ల పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వ పాలనలో సాగునీరు ఎక్కువగా అందుతుండటంతో వరిసాగును రైతులు అధికంగా చేస్తున్నారు. రైతుల నుండి రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లై, జీసీసీ, మండల సమాఖ్యల ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు పండించిన ధాన్యం సేకరిస్తున్నారు. ఏ గ్రేడు వరి రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 2060, సి గ్రేడు రకం ధాన్యం రూ. 2040 లు ప్రభుత ్వం చెల్లిస్తుంది. ప్రస్తుత పరిస్థితిలో ప్రపంచ వా ్యప్తంగా వరి దిగుబడి తగ్గి అంతరా ్జతీయ మార్కెట్‌లో బియ్యం ధర రెండింతలు పెరిగింది. ఇదే మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంలా కేంద్ర ప్రభుత ్వం ఇండియా నుండి బయటి దేశాలకు బియ్యం ఎగుమతిని నియం త్రించింది. ఇదిలా ఉంటే రాష్ట్రంలో రైతులు పండించే వరి ధాన్యం యాసంగిలో అధిక మొత్తంలో నూక రావడం, మరక ఏర్పడటంతో క్వింటాలు ధానా ్యనికి రావాల్సిన బియ్యం తక్కువగా వస్తుంది. దీనితో రైస్ మిల్లర్లు ప్రభుత్వాని నిబంధనల ప్రకారం ఇవ్వాల్సిన బియ్యం ఇవ్వలేక నష్టపోతున్నామని బాహాటంగా పేర్కొంటున్నారు. మూడు నెలల కాలంలో సిఎంఆర్ చేసి ఎఫ్‌సిఐకి రైస్ పెట్టేందుకు తాము సిద్ధంగా ఉన్నామని కాని ఎఫ్‌సిఐ మాత్రం బియ్యం తీసుకోకుండా నానా తిప్పలు పెడుతుందని, దీనితో క్వింటాలు వడ్లకు 60 కిలోల బియ్యం రావాల్సింది కేవలం 50 కిలోల నుండి 55 కిలోల బియ్యం మాత్రమే వస్తున్నాయని ఆవేదన చెందుతున్నారు. తమ పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమను ఆదుకోవాలని 33 జిల్లాల రైస్ మిల్లుల అసోసియేషన్ అధ్యక్షులు మం త్రి సమక్షంలో అధికారులతో మొరపెట్టుకున్నారు. వరి బియ్యం సరిగా లేవనే కుంటి సాకుతో ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా మిల్లర్లు పంపిన బియ్యం తిరస్కరించి తమను నష్టపరుస్తున్నారని మిల్లర్లు ఆవేదన చెందుతున్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలు ఖచ్చితంగా తీసుకోవాలని ఒత్తిడి చేసి, తీరా తీసుకున్నాక సిఎంఆర్ చేసి బియ్యం పంపితే కుంటి సాకులతో ఎఫ్‌సిఐ రిజెక్ట్ చేస్తుందని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. యాసంగిలో నూకలు ఎక్కువ రావడం, వర్షాకాలంలో వడ్లు తడిసిన పోవడంతో మిల్లింగ్ చేయడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మిల్లర్ అసోసియేషన్ పేర్కొంటున్నారు. ఎఫ్‌సిఐ ఇలాగే వ్యవహరిస్తే రాష్ట్ర వ్యాప్తంగా 3500 రైస్ మిల్లులు స్టైంతెన్‌గా ఉన్నాయని, సిఎంఆర్ బియ్యం ఎప్పటికప్పుడు ఫర్‌ఫెక్ట్ మిల్లింగ్ చేయనీకయడం లేదని ఎఫ్‌సిఐ ఇలాగే వ్యవహరిస్తే ములుగు జిల్లాలోని మిల్లులతో పాటు రాష్ట్రమంతటా ఉన్న మిల్లులను మూత పెట్టుకోవాల్సి వస్తుందని మిల్లర్లు తీవ్ర ఆవేదన చెందుతున్నాని రైస్ మిల్లుల ములుగు జిల్లా అధ్యక్షులు సతీష్ తెలిపారు. తాము సిఎంఆర్ చేసిన బియ్యాన్ని ఎఫ్‌సిఐ తీసుకోకుండా కొర్రీలు పెడుతూ వెనక్కి పంపుతుందని, వెనక్కి పంపిన బియ్యాన్ని సివిల్ సప్లై సంస్థ కొనుగోలు చేయాలని మిల్లర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతుంది. ఇటీవల ప్రజలకు బలవర్థకమైన పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పంపించిన ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్ మిక్సింగ్ సిఎంఆర్ బియ్యంలో కలుపగా నాణ్యత లేదని ఎఫ్‌సిఐ పేర్కొంటు బియ్యాన్ని తిరస్కరిస్తుందని ఇది ఎంతవరకు సమంజసమని మిల్లర్లు అంటున్నారు. ఎఫ్‌సిఐ దగ ్గర స్టోరేజీ కెపాసిటీ తక్కువగా ఉండటంతోనే సిఎంఆర్ బియ్యం తీసుకోవడంలో అలసత్వం ప్రదర్శిస్తుందని మిల్లర్లు పేర్కొంటున్నారు.

## స్మార్ట్ సిటీ అంటే ఇదేనా?







(మొదటి పేజీ తరువాయి..)



డ్రైనేజీలు ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయాయిన. ముఖ్యంగా కొన్ని డివిజన్ల పరిధిలోని ముంపు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం చూపకపోవడంతో సమస్యలు విళయతాండవం చేస్తున్నాయి. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వానలకు పట్టణ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 14వ డివిజన్ ఎస్సార్ నగర్‌లో ఓ ప్రాథమిక పాఠశాల నీట మునిగిన పరిస్థితి ఉందని, ఇంతే గాక ఈ ప్రాంత పరిధిలోని రోడ్లు, నాళాల పరిస్థితి దయనీయంగా ఉంది, ఇంతే కాకుండా సొసైటి కాలనీ పరిధిలో ఉన్న ఓ కుంటలో గుర్రపు డెక్క విపరీతంగా పెరిగి దుర్గంతో పాటు దోమలతో నరకయాతన అనుభవిస్తున్నామని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కోట్ల నిధులు మంజూరు చేయించుకున్నామని పట్టణంలోని ప్రధానమైన ప్రదేశాలను డివిజన్లను అందంగా అభివృద్ధి చేసి చూపిస్తానని ఏటా బల్దియా సమావేశాల్లో ప్రజాప్రతినిధులు సభలలో చెప్పడమే కానీ ఆచరణలో మాత్రం అసాధ్యంగా కనబడుతుంది. దీనికి తోడు వర్షం పడితే కొన్ని డివిజన్లో చెరువులను తలపిస్తూ రోడ్లన్నీ బురదమయమవుతున్నాయి. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు పత్రికలో మాత్రం వందల కోట్లతో నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పుకుంటున్నారే తప్ప ఈ పనులు మాత్రం ఎక్కడా పూర్తి కావడం లేదని ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు. గ్రేటర్ వరంగల్ అభివృద్ధికి మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టి కావలసిన నిధులు కేటాయించినప్పటికీ స్థానిక ప్రతినిధులు, బల్దియా అధికారుల సమన్వయ లోపం వల్ల ఆయా డివిజన్లు అభివృద్ధికి నోచుకోవడం లేదనే విమర్శలు స్థానికంగా వెల్లువెత్తుతున్నాయి. నగరంలోని ఎస్సార్‌నగర్, వివేకనందకాలనీ, కొత్తవాడ, తుమ్మలకుంట, ఎమ్మెస్‌నగర్, ఎన్టీఆర్‌నగర్, బృందావన కాలనీ, పెరకవాడ, శివనగర్ ఇలా పలు ప్రాంతాలు కొద్దిపాటి వర్షానికే అంతా జలమయమై చిన్నపాటి చెరువులను తలపిస్తున్నాయి. నిధులకేటాయింపు కాగితాలకే పరిమితమైంది తప్ప క్షేత్రస్థాయిలో పనులు కనిపించని పరిస్థితి ఉంది. పట్టణంలో అభివృద్ధి పనులు ఎక్కడా కనిపించకపోవడంతో అందమైన పట్టణం అంటే ఇలానే ఉంటుందా అని ప్రజలు ముక్కున వేలేసుకొని విమర్శిస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ కోడ్ అమల్లోకి వస్తే ఈ పనులన్నీ ముందుకు సాగుతాయో లేదో అని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు సమావేశాలకు పరిమితం కాకుండా డివిజన్లలో పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## అడవిలో అమ్ములపొది గుట్టురట్టేనా?





(మొదటి పేజీ తరువాయి..)

ఈ ప్రకటన ఎప్పుడు వెలువడుతుందా అని పోలీసు బాసులు ఎదురుచూశారు. అదును చూసి మకాంను చుట్టుముట్టి బుల్లెట్ల వర్షం కురిపించినట్లు విశ్వసనీయ సమాచారం. మావోయిస్టులకు, పోలీసుల మధ్య హోరాహోరీ ఎదురుకాల్పుల ఘటన జరిగింది. కాల్పులు ఆగిపోయాక అడవిలో వెతికిన పోలీసులకు ఎలాంటి మృతదేహాలు లభించకపోవడం గమనార్హంగా ఉంది. అయినప్పటికి మకాంలో అగ్రనేతలు ఉన్నట్లుగానే భావించిన పోలీసులకు ఎదురుకాల్పుల్లో గాయపడి తప్పించుకుపోయినట్లు నిర్ధారించుకున్నారు. అగ్రనేతలు చాకచక్యంగా తప్పించుకున్నట్లు తెలుసుకున్నారు. ఇదిలా ఉండగా పీఎల్‌జీఏ వారోత్సవాలను జూలై 28 నుండి ఆగష్టు 4 దాక వారం రోజుల పాటు నిర్వహించేందుకు సిద్ధమైన క్రమంలో మావోల డెల్‌ను చుట్టుముట్టి దగ్ధం చేసినట్లుగా తెలుస్తుంది. ఉత్సవాలకు ఒక రోజు ముందుగానే వ్యూహరచన చేయగా ఆ విషయాన్ని పసిగట్టిన పోలీసులు ఛత్తీస్‌ఘడ్‌లోని బీజాపూర్ జిల్లా అడవుల్లో అగ్రనేతల మకాంపై కాల్పుల వర్షం కురిపించారు. దీంతో మావోయిస్టు అగ్రనేతలు చెల్లాచెదురు అయ్యిపారిపోయినట్లు తెలుస్తుంది.

### నక్సల్స్ కోటలో ఐజీ పర్యటన ఆశ్చర్యమే ..

ఏజెన్సీ ఏరియాలో ఐజీ పర్యటించడం చూస్తుంటే ఆశ్చర్యం వేస్తుంది. అడవులు పచ్చబడ్డాయి. నక్సల్స్‌కు ఆయిపట్టుగా నిలిచిన ఏజెన్సీ అభయారణ్యంలో పోలీసుల బాస్ పర్యటించడం సంచలనమే అయ్యింది. దీనిని బట్టి చూస్తే పోలీసు అధికారులు ఇన్‌ఫార్మర్‌లను పటిష్టం చేసి ఐజీ పర్యటన విజయవంతం చేసినట్లుగా తెలుస్తుంది. ఐజీ పర్యటన విజయవంతం కావడంతో జిల్లాలోని 9 పోలీసు స్టేషన్‌లలో మంగపేట, వాజేడు, వెంకటాపురం, పసరా ఏరియాలలోని పోలీసు అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. ఐజీ పర్యటన ముగించుకుని వెళ్ళే దాక కూడా బందోబస్తు నిర్వహించారు. ఐజీ పర్యటన అనంతరం పోలీసు స్టేషన్‌లో కిందిస్థాయి క్యాడర్ ఊపిరి పీల్చుకున్నారు. మునుపెన్నడూ లేనివిదంగా పీపుల్స్ వార్ వారోత్సవాలకు ముందుగానే ఐజీ పర్యటించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

### ఆర్కే భార్య అరెస్టులో?

అగ్రనేత అయిన ఆర్కే భార్య పద్మక్క అలియాస్ శిరీష అరెస్టు కావడం వెనుక ఏదో భారీ ఎత్తున కుట్ర జరిగిందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎన్ఏఐ పోలీసులు ఎంతో కాలం రహస్యంగా పద్మక్కను ఏదోవిధంగా పట్టుకోవాలనే ఆలోచనతో వ్యూహరచన చేసినట్లు తెలుస్తుంది. ఈ క్రమంలోనే ఛత్తీస్‌ఘడ్ నుండి ఆర్కే ఇంటికి ఎవరో ఒకరు వచ్చిపోతుండగా బలమైన వ్యక్తి పోలీసులకు చిక్కినట్లు అతను ఇచ్చిన సమాచారం తోనే పద్మక్క ఇళ్ళును చుట్టుముట్టి సోదాలు నిర్వహించి రెండు రోజుల క్రితం ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. పకడ్బందీగా ఏమైనా ఆధారాలు దొరికి ఉండవచ్చుననే లేకపోతే ఛత్తీస్‌ఘడ్ అడవుల్లో నుంచైనా ఎవరైనా పెద్ద మనిషి పంపించిన గైడ్ పద్మక్క దగ్గరకు వస్తున్న క్రమంలో పోలీసులకు చిక్కి ఉండవచ్చుననే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆర్కే భార్య అరెస్టుతో ఆమె వద్ద గల డైరీ (గూడాచారి)లో రాసిన నెట్‌వర్క్ అంతా బయట పడినట్లు తెలుస్తుంది. దీంతో ఎన్ఏఐ పోలీసులకు మరింత సమాచారం చిక్కినట్లు సమాచారం.

## జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం సందర్భంగా అన్నదానం

**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:**

జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక దుర్గా స్వీట్స్, సహాయ ఫౌండేషన్ నిర్వాహకులు బిర్రు సుధాకర్ ఆధ్వర్యంలో కూనవరం రోడ్డులో ఉన్న సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో కేకు కటింగ్ చేసి వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఆశ్రయం పొందుతున్న 100 మంది విద్యార్థులకు పండ్లు, మిఠాయిలు పంచి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిర్రు సుధాకర్, సరిత, సాకేత్, రామారావు, ప్రకాష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పథంలో సుద్దాల ముందడుగు

గుండాల ప్రభాతవార్త:

అభివృద్ధి పథంలో సుద్దాల గ్రామపంచాయతీ ముందు వరుసలో నిలుస్తుండడం అభినందనీయమని మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ గడమీది పాండరి అన్నారు. ఆదివారం ఆయనన సుద్దాల గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గ్రామ ప్రజల మౌలిక సమస్యలు తీర్చేందుకు గ్రామసర్పంచ్ గూడ ఉపేంద్ర రవీందర్ గౌడ్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొనియాడారు. గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొండపల్లి మొగులాల్ బడక వెంకన్న, ఆలేరు నియోజకవర్గం బిఆర్ఎస్ యువజన నాయకులు గూడ మధుసూధన్‌గౌడ్, బిఆర్ఎస్ మండల కోశాధికారి కాసం నాగేష్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మిర్యాల కుమార్, ఎగమాటి వేణుగోపాల్‌రెడ్డి, యమగాని లక్ష్మి, బత్తినీ రాజు గౌడ్, జంపాల సోమన్న, దంతూరి భాస్కర్ గౌడ్, గూడ యాదయ్య గౌడ్, తానేష్



గౌడ్, బద్దుల నరసింహ, వట్టిపల్లి అంజయ్య, యమగాని కృష్ణయ్య, గూడ నరసింహ, బాలకృష్ణ, బత్తిని మల్లయ్య, రవి, కాసం శ్రీనివాస్, అర్చకులు వేప నరసింహామూర్తి, సరబోజు వెంకటేశ్వర చార్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా శ్రీభూ వరహార మహాయజ్ఞం

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్‌స్వామి వారి దివ్య మంగళశాసనములతో డా.పీ.టీ.జీ.ఎస్ కిషోరస్వామి యాజ్ఞిక వారి ఆధ్వర్యంలో భూ, గృహ, నిర్మాణ, వ్యవసాయ అనుకూలత, పర్యావరణ పరిరక్షణలకై నిర్వహించ తలపెట్టిన అష్టోత్తర (108) కుండాత్మక విశ్వశాంతి శ్రీభూ వరాహ మహాయజ్ఞాన్ని ఆదివారం యాదగిరిగుట్టలో పాత గుట్టకు వెళ్ళు దారిలో జీ.వీ.ఆర్.ఆర్.ఇన్‌ఫ్రాప్రైవేట్ లిమిటెడ్ వారి జీఎంఆర్ బృందావనం సముదాయంలో వైభవోపేతంగా నిర్వహించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంను సైతం లెక్కచేయకుండా ఏక కుండాత్మక యజ్ఞం శ్రీమాన్ విష్ణువర్ధన్‌రెడ్డి సమన్వమంతో జరిపించి అదే సమయంలో నిర్ణయించిన 108 కుండాల ఋత్వికులు వారి వారి స్వస్థలంలలో జరిపించు



విధంగా చర్యలు తీసుకున్నారు. అదేవిదంగా మరలా నిర్ణయించిన ఆగష్టు 13వ తేదీన 108 కుండములచే నిర్ణయించిన స్థలంలోనే తిరికి శ్రీ భూ వరాహ మహాయజ్ఞం జరిపించుటకు నిర్ణయించినట్లు తెలియజేశారు.

## మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాత సత్యలక్ష్మి ఆధ్వర్యంలో మణిపూర్ సంఘటనను నిరసిస్తూ దేశ ప్రధాని మోదీ దిష్టిబొమ్మను ఆదివారం దగ్ధం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశ ప్రజలు తలదించుకునేలా మణిపూర్ రాష్ట్రంలో అమానవీయ సంఘటన చోటు చేసుకుంటే ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం రేణుక, పోచవ్వ, దేవ లావణ్య, సరళ, నర్సవ్వ, కముటం లక్ష్మి, తోట లహరి తదితరులు పాల్గొన్నారు.

## చామల కిరణ్‌కుమార్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఇంజ నరేష్

రాజాపేట, ప్రభాతవార్త :

తెలంగాణ టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం రాజాపేట మండల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షులు రాజాపేట మండల యువజన విభాగం అధ్యక్షులు ఇంజ నరేష్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి పూలమాల వేసి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల అద్యక్షులు నమిల మహేందర్‌గౌడ్, ఎర్రోళ్ల బాబు, చల్లూరి పోచయ్య, కటకం గణేష్‌నేత, బల్ల మహేష్‌నేత, ఎం.డీ.ముగ్ధం, నెమలి మల్లేష్, నాయకులు పాల్గొన్నారు.

## వేములవాడలో పద్మశాలి ఆత్మగౌరవ సభ

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణంలోని సుభాష్‌నగర్‌లో



గల పద్మశాలి కళ్యాణ మండపంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి ఆత్మగౌరవ సభను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఆత్మగౌరవ సభ కన్వీనర్ బస్వాపురం లక్ష్మీనర్సయ్య మాట్లాడుతూ రాజకీయాల్లో పద్మశాలీలు రాణించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలిలు వెనుకబడ్డారని, అన్ని రంగాల్లో పద్మశాలీలు రాణించాలన్నారు. అనంతరం కోరుట్లలో ఈ నెల 13న జరిగే పద్మశాలి యుద్ధభేరీ సభ పోస్టర్ ఆవిష్కరించారు. ఇట్టి సభలో పద్మశాలిలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు లగిశెట్టి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు తాటికొండ రాజయ్య, పట్టణ అధ్యక్షుడు అవధూత రజనీకాంత్, రాపెల్లి శ్రీధర్, దాసరి దేవేందర్, కొలిపాక నర్సయ ,య గూడూరి మధు, కట్టెకోల రాంప్రసాద్, వేముల శ్రీనివాస్, అంబటి గంటాద్రి, నడిగట్ల భిక్షపతి, బోగ మధు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటికి వెళ్ళి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీపీ

రాజాపేట, ప్రభాతవార్త :

రాజాపేట మండలం బొందుగుల గ్రామంలో ఆదివారం మండల ప్రజా పరిషత్ అద్యక్షురాలు గోపగోని బాలమణి యాదగిరిగౌడ్ స్వయంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారుల ఇంటికి వెళ్ళి అందజేశారు. ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి సహకారంతో చెక్కులు మంజూరు అయ్యాయని ఎంపీపీ తెలిపారు. జక్కుల నర్సింహులు రూ.60వేలు, బాల్ద బుచ్చమ్మకు రూ.15వేలు విలువ గల చెక్కులను మార్కెట్ కమిటీ డైరెక్టర్ మార్ల నాగరాజు, ఎం.డీ.అబీద్, బాల్ద నర్సయ్య లబ్ధిదారులకు అందజేశారు.

## కార్మికులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు

అనంతగిరి, జూలై 23 ప్రభాతవార్త

తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం గత 18 రోజులుగా గ్రామపంచాయితీ కార్మికులు మండల పరిషత్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేస్తున్నారు. ఆదివారం 18వ రోజు సమ్మెకు త్రిపురవరం గ్రామ సర్పంచ్ మందడి వీరమ్మ రంగారెడ్డి సంఘీభావం తెలిపి గ్రామపంచాయితీ కార్మికులకు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.

## శభాష్ పోలీస్...

తంగళపల్లి, ప్రభాతవార్త :



శనివారం నుండి కనబడకుండా పోయిన తంగళపల్లి మండలంలోని పద్మనగర్ గ్రామానికి చెందిన చిన్న పిల్లవాడు అతని అమ్మమ్మను అంకుశాపూర్ రోడ్డు సమీపంలోని సంతోషీమాత టెంపుల్ పరిసర ప్రాంతంలో ఇద్దరిని ఆదివారం బ్లూ కోల్ట్ పోలీసులు, స్థానికులు కనిపెట్టారు. వీరిద్దరిని వెతకడంలో ఎంతో కృషిచేసిన బ్లూ కోల్ట్ పోలీసులు కార్తీక్, ఫారుక్‌లను గ్రామస్తులు పలువురు అభినందించారు.

## అమ్మ జ్ఞాపకార్థం...

### - వృద్ధులకు నిత్యావసర సరుకులు పంపిణీ

తంగళపల్లి, ప్రభాతవార్త :



సిరిసిల్ల పట్టణంలోని సంజీవయ్యనగర్‌కు చెందిన సిరిగిరి కౌసల్య అంగన్వాడీ టీచర్‌గా సుధీర్ఘ కాలంగా పనిచేసి గత సంవత్సరం అనారోగ్యంతో మృతిచెందింది. కాగా ఆదివారం రోజున ఆమె మొదటి వర్ధంతి సందర్భంగా తంగళపల్లి మండల కేంద్రంలోని లగిశెట్టి వృద్ధాశ్రమంలో వృద్దులకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, 50 కేజీల బియ్యాన్ని ఆమె కుటుంబ సభ్యులు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె ముగ్గురు కుమారులు వేములవాడ 10వ వార్డు కౌన్సిలర్ సిరిగిరి రామచందర్, సిరిగిరి శ్యామ్‌కుమార్, ప్రేమ్ కుమార్, సిరిగిరి అనిల్ కుమార్, సిరిగిరి రమేష్, సిరిగిరి స్వేజన్, సిరిగిరి సృజన్, పిట్టల విజయ్, బోలుమల్ల శివ, పెరుమాండ్ల ప్రవీణ్, కొంపెల్లి రాజేందర్, సిరిసిల్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## సారు సేవలు మరువలేనివి...

### - జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి ఎస్ఐ లక్ష్మారెడ్డి బదిలీపై వెళ్తుండగా మండల సర్పంచులు, నాయకులు ఆయనను కలిసి శాలువాతో సన్మానించి, బొకే అందజేశారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు ఎస్ఐ చేసిన సేవలను ప్రజాప్రతినిధులు, నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వేణుగోపాలరావు, సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

# పంచాయతీ కార్మికుల సహనాన్ని పరీక్షించొద్దు

## - సమ్మె నివారణ చర్యలు చేపట్టండి : కూనంనేని

కొత్తగూడెం, జూలై 23 - (ప్రభాతవార్త): తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నారని, కార్మికుల సమ్మె ఉద్యమాన్ని నిర్లక్ష్యం చేస్తూ వారి సహనాన్ని పరీక్షించొద్దని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం పట్టణంలో పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరసన శిబిరాన్ని ఆదివారం ఆయన సందర్శించి మాట్లాడారు. 18 రోజులుగా పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదంటూ ఆగ్రహంవ్యక్తం చేశారు.



కనీస వేతనాలు, పనిభద్రత, జీవోలు, చట్టబద్ధ హక్కుల అమలునే కార్మికులు కోరుతున్నారే కానీ వారివి గొంతెమ్మ కోర్కెలు కాదని, అవి రాష్ట్ర ముఖ్యమంత్రి పరిధిలోనివేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, జీపీయూ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

### - దాస్యం వినయ్‌భాస్కర్

ప్రభాతవార్త- హన్మకొండ:



వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యలు చేపట్టి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ఆదివారం వర్షాకాలం నేపథ్యంలో వరంగల్ నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని అభివృద్ధి పనులను చేపట్టి సకాలంలో పూఇరతన చేయాలని అధికారులను ఆదేశించామని అన్నారు. నియోజకవర్గంలో సిఎంఏ సాధారణ నిధులు, పట్టణ ప్రగతి క్రింద జరుగుతున్న అభివృద్ధి అంశాలపై డివిజన్ల వారీగా మున్సిల్ అధికారులతో సూక్ష్మంగా సమీక్షించారని అన్నారు. నగర అభివృద్ధిలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని సమిష్టి కృషితో నగరాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. రోడ్ల డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది. నగరంలో ఉన్న పార్కుల సుందరీ కరణ చేయాలని, ఎప్పటికీ అప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. వడ్డేపల్లి బండ్ సుందరీకరణ గురించి అదనపు నిధుల కేటాయింపు కొరకు పర్యవేక్షించి అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాజయ్య, డీఈలు సంతోష్, రవికుమార్, ఏఈలు శ్రీకాంత్, విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కులమతాల వ్యక్తిత్వం పై పి.హెచ్.డి

### గణపతి దేవాలయ అర్చకులు డా.జయంతి శ్రీరామ్ శర్మ

వరంగల్ జూలై22 (ప్రభాతవార్త): కుల మతాలకు వ్యక్తులకు ఉన్న సందంధాలు బాంధవ్యాలు మర్చిపోతున్న విలువలపై అధ్యయనం చేసి గంథం రచించిన గణపతి దేవాలయ అర్చకులు డా.జయంతి శ్రీరామ్ శర్మకు శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవ పురస్కారం రావడం గర్వంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. సిద్ధి బుద్ధి సమేత విజయ గణపతి దేవాలయ అర్చకులుగా కొనసాగిస్తూ చేసిన కృషికి దక్కిన గౌరవం అన్నారు. శ్రీగణపతి ఐక్యత సేవా సంఘం ఆధ్వర్యంలో కాలనీవాసులు సాయి కన్వెన్షన్ హాల్లో గుమ్మల కృష్ణారావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం షంగా ఉందని తెలిపారు. 2006లో శ్రీపొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో కుల మతాలకు వ్యక్తులకు ఉన్న సంబంధాలు మర్చిపోతున్న విలువలపై అధ్యయనం చేసి గ్రంథం రచించి విశ్వవిద్యాలయానికి సమర్పించినందుకు డాక్టర్ పట్టాతో సత్కరించారు. ఇదంగా తన బంధువులతో పాటు కాలనీవాసుల కృషితో ఉందని అన్నారు. స్థానిక కార్పోరేటర్ ప్రవీణ్ తోపాటు సంఘం అధ్యక్షుడు ఆడెపు రామారావు కక్కేసారయ్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## సీతంపేట బంజరలో ఘనంగా తీజ్ వేడుకలు

సుజాతనగర్, జూలై 23 - (ప్రభాతవార్త):



మండలంలోని సీతంపేటబంజర గ్రామంలో ఆదివారంనాడు తీజ్ వేడుకలు ఘనంగా జరిగాయి. గిరిజన లంబాడీల అతిపెద్ద పండుగ అని పిలువబడే తీజ్ వేడుకలను ఎంతో వైభవంగా నిర్వహించారు. తొమ్మిదిరోజుల పాటు యువతులు ఎంతో నియమనిష్ఠలతో పెంచిన గోధుమనారును అమ్మవారి ఆలయంలో ఉంచి పూజలు చేసిన అనంతరం వాటిని తెంపి నదిలోనిమజ్జనం చేసే సంప్రదాయమే తీజ్ వేడుక. యువతులు తాము పెంచిన తీజ్‌ను తెంపమని... నిమజ్జనం చేయమంటూ కన్నీటితో వీడ్కోలు పలుకుతారు. ఈ అపురూపమైన ఘట్టాన్ని తిలకించేందుకు బందుమిత్రులంతా చేరి సాగనంపుతారు. ఈ సందర్భంగా గ్రామంలో డీజే పాటలతో స్టెప్పులేశారు. పలు పార్టీల నాయకులు ఈ వేడుకల్లో పాల్గొని గిరిజనులకు శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన ఎస్పీని కలిసిన ఎస్ఐ సుధాకర్

మహముత్తారం, జూలై 23, (ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన ఎస్పిగా పి.కరుణాకర్ పదవి బాధ్యతలు చేపట్టారు. కాగా మహముత్తారం(అడవి ముత్తారం) ఎస్ఐ సుధాకర్ దాసరి ఎస్పి కరుణాకర్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కురుస్తున్న వర్షాలకు పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ పిప్పాల రాజేందర్

భూపాలపల్లి రూరల్, జూలై 23, (ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలో కురుస్తున్న వర్షాలతో పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ పిప్పాల రాజేందర్ ప్రకటన ద్వారా పిలుపుచ్చారు. విద్యుత్ తీగలకు, ట్రాన్స్ ఫార్మర్లకు, స్థంభాలకు బావుల వద్ద దూరంగా ఉండాలన్నారు. చెరువులు, వాగుల వద్దకు వెళ్లకూడదని, పిల్లలను విద్యుత్ స్థంభాల దగ్గరికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులందరూ పశువుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, నియోజకవర్గంలో పలు చోట్ల రోడ్లు, వంతెన నిర్మాణాలు సరిగ్గా లేవని స్పష్టం చేశారు.

## హైలెవల్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

గార్ల, జూలై23 (ప్రభాతవార్త): మాయమాటలతో కాలయాపన చేయకుండా తక్షణమే పాఖాలయేటిపై హైలెవల్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, నాయకులు గుండా వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ్రిడ్జినిర్మాణం చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ మండలకమిటి ఆధ్వర్యంలో చెక్‌డ్యాంపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు మన తెలంగాణాచ రాష్ట్రంలో మననిధులు మన సమస్యలు మనమే పరిష్కరించుకోవడం ఇది ప్రజాపరిపాలన అని మాయమాలు చెప్పిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలగోడు పట్టడం లేదా అన్ని ప్రశ్నించారు. 9సంవత్సరాల కాలం నుండి నిర్మాణం చేవదుతామని ప్రతియేటా మాయమాటలతో కాలంవెల్లబుచ్చుతుందన్నారు. ప్రతియేటా వానాకాలంలో చెక్‌డ్యాం మీదుగా వరదనీరు ప్రవహించడంతో రాంపురం, మద్దివంచ పంచాయితీల గ్రామాలు మండలకేంద్రానికి సరియైన రహదారి మార్గం లేక అనేక అవస్థలను ఎదుర్కోంటున్నారని, అత్యవసర పరిస్థితుల్లో గ్రామస్తుల అవస్థలు మరిచెప్పనక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో అభివృద్ది చేశానని ఎమ్మెల్యే హరిప్రియనాయక్ గొప్పలు చెప్పుకుంటున్నారు, ఇదేనా అభివృద్ది ఎక్కడ జరిగింది అభివృద్ది మండలంలో ప్రధాన సమస్యగా యేండ్ల తరబడి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు ధీనావస్థలు పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. నిర్మాణానికి నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టని యెడల దశలవారిగా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు శంషాద్‌బేగం, ఎంపిటిసి2 పసుపులేటి సుజాత రామారావు, బావనపల్లి సుందర్, పోలంపల్లి భిక్షపతి, దేకొందరాము, గుగులోత్ హరి, ఎర్రగడ్డ శ్రీనివాస్, జగదీష్, ఎల్లంకి సాయికుమార్, గోను నగేష్, పిల్లలమర్రి వీరస్వామి, తదితరులున్నారు.

## దోషులను కఠినంగా శిక్షించాలి

గార్ల, జూలై23 (ప్రభాతవార్త): మణిపూర్ రాష్ట్రంలో గిరిజన మహిళలను అర్ధనగ్నంగా వీధుల్లో ఊరేగించి సామూహిక అత్యాచారం చేసిన అడవి మానవమృగాలను కఠినంగా శిక్షించాలని తెలంగాణ జనసమితి రాష్ట్రనాయకులు గిన్నారపు మురళి తారకరామారావు డిమాండ్ చేశారు. మహిళలు, గిరిజన, దళిత ప్రజలపై దాడులు చేసేవారిపై ఉదాసీన వైఖరి అవలంభించడం దేశసార్వభౌమ అధికారానికి ప్రమాదకరమన్నారు. సంఘవిద్రోహులను, అసాంఘికశక్తులు పట్ల కఠినంగా వ్యవహరించి వెంటనే శిక్షించాలని కేంద్రప్రభుత్వాన్ని కోరారు.

**పిడిఎస్‌యు ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం:** మహిళలపై అత్యాచారం ఘటన జరిగి 2నెలలు గడుస్తున్నా ప్రపంచానికి తెలియకుండా అక్కడి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం దుర్మార్గమైన చర్యని పిడిఎస్‌యు మండల కార్యదర్శి మునగాల మహేష్ అన్నారు. మద్దివంచ గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి మాట్లాడుతు అడవిప్రాంతాలలో నివసించే ఆదివాసి గిరిజన తెగజాతుల మధ్య విద్వేషపూరిత ఘర్షణలను పెంచిపోషిస్తుండటంతో ఘర్షణ వాతావరణంలో వందలాది మంది ప్రాణాలు పోతున్నా, మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నా రక్షించడంలో అధికార పాలనయంత్రాంగం విఫలమవుతుందని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బిచ్చు, సతీష్, నాగరాజు, ఆకాష్, వినూష, శ్రీధర్, తదితరులున్నారు.

# పరకాల అమరవీరుల జిల్లా కలేనా?

- పోరుగడ్డ తీరు మారదాయే!
- రూపు రేఖలు మార్చరాయే!
- జిల్లా కోసం ఏకమైన జనం
- వ్యాపారులు, న్యాయవాదులు విద్యార్థి లోకం




పరకాల- ప్రభాతవార్త:

పల్లె ప్రాంతాలకు జిల్లాలుగా చేసిన ఘనత కేసిఆర్‌దే, పోరుగడ్డగా మరో జలియన్ వాలాబాగ్‌లాంటి ఉద్యమ చరిత్ర కలిగిన పరకాల. నిజాం ను ఎదిరించిన అడ్డ. ఆంధ్ర గో బ్యాక్ లాంటి పోరాట పటిమ గలది పరకాల. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉరకలెత్తిన పరకాల. ఇది అమరవీరుల గడ్డ అమరులను స్మరించుకోవడానికి ఇక్కడ ఒక అమరధామం, నిజాం వ్యతిరేక పోరాటంలో అసువులు బాసిన స్మారకార్థం ఏర్పాటు చేసిన అమరవీరుల స్మారక మందిరం, దానికి ఒక మైదానం ఉన్నాయి. అయినా ఉద్యమ చరిత్ర కలిగిన పరకాలకు గుర్తింపు లేదు. పల్లె ప్రాంతాలు జిల్లాలైన పరకాల అమరవీరుల జిల్లా కాలేదు. దీంతో పరకాల ప్రాంత విపక్ష పార్టీ నాయకులే కాకుండా జనమంతా ఏకమై నిరసిస్తున్న సర్కారుకు చెవికెక్కడం లేదు. తమ వ్యాపారాలను వదులుకొని చిరు వ్యాపారులు, దినసరి వేతన కార్మికులు బట్టల, కిరాణా, కూరగాయాల వ్యాపారులు సైతం జిల్లా కోసం కోన్నేళ్లుగా పోరాటం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఒక దఫా పరకాలను జిల్లా చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌తో మాట్లాడి జిల్లా ఏర్పాటు చేస్తానని ఉద్యమకారులకు హామీ ఇచ్చుకుంటూ పోతున్నా ఎమ్మెల్యే పదవి కాలం ముగిసే దశ వచ్చినప్పటికీ మూతి మూసుకోనే ఉన్నాడని పరకాల ప్రాంత వాసులు విమర్శిస్తున్నారు. మళ్లీ అసెంబ్లీకి ఎన్నికలు రానున్నాయి. ఇప్పటికైనా పరకాలను అమరవీరుల జిల్లాగా ప్రకటించే చర్యలకు పూనుకోవాలని ఈ ప్రాంత జనం డిమాండ్ చేస్తున్నారు. అలాగే విపక్షాలు వారికి అండదండలు అందిస్తున్నారు. దానికి నిదర్శనం పరకాల పట్టణ ప్రధాన రహదారుల్లోని డివైడర్ల మధ్యలో వెలిసిన ఫ్లెక్సీలే సాక్షాలు. ఇప్పటికైనా అధికార వర్గానికి కనువిప్పు కలుగకుంటే వారి పతనానికి వారే పునాది వేసుకున్నట్లు అవుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.




## పండ్ల తోటలకు ఆర్థిక సాయం

రాయపర్తి, జూలై 23, ప్రభాతవార్త

పండ్ల తోటలకు ఆర్థిక సాయం ఎస్సీ, ఎస్టీ, సన్న, చిన్నకారు రైతులకు పండ్ల తోటలకు ఆర్థిక సహాయం అందించనున్నట్లు నెలాఖరులోగా లబ్ధిదారుల గుర్తింపు జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జీ.కిషన్‌నాయక్ అన్నారు. ఉపాధిహామీ పథకం కింద పండ్ల తోటల సాగు జాబ్ కార్డు కలిగిన ఎస్సీ, ఎస్టీ, చిన్న సన్నకారు రైతులు అర్హులన్నారు. నీటి వసతి తప్పనిసరి. ఐదు ఎకరాల లోపు మామిడి, నిమ్మ, బత్తాయి, జామ, ఆయిల్‌ఫామ్, మునగ, సపోట, నేరేడు ఆపిల్, బైర్ దానిమ్మ అర ఎకరం డ్రాగన్ ఫ్రూట్ గట్ల మీద నేరేడు, కొబ్బరి, వాక్కాయ, సీతాఫలం, చింత మీ సమీప గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్, వ్యవసాయ విస్తరణ అధికారి, మండల ఉద్యాన అధికారి, మండల వ్యవసాయ అధికారి, మండల పంచాయతీ అధికారి మండల ఈజీఎస్ ఏపిఓ తదితర అధికారులను సంప్రదించి పండ్ల తోటల పెంపకానికి రాయితీని పొందుటకు నెలాఖరు లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## మణిపూర్ ప్రజలపై జరుగుతున్న దాడులకు మోడి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

పర్వతగిరి, జూలై 23, ప్రభాతవార్త



మణిపూర్ ప్రజలపై జరుగుతున్న దాడులకు మోడి ప్రభుత్వమే బాధ్యత వహించాలని వామపక్ష ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఆదివారం రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, సామాజిక కార్యకర్త గడ్డం ఉదయ్ పర్వతగిరి సిపిఐ కార్యదర్శి పర్వతాల ఎల్లస్వామి టిడిపి నాయకులు కట్ల వీరభద్రయ్య వసాయ సంఘం కార్యదర్శి ఎం.యాకుబ్ రైతు సంఘం ఎన్నమనేని వెంకటేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. గత రెండు నెలల నుండి మణిపూర్ ఆదివాసి ప్రజలపై మైదాన ప్రాంత జాతికి చెందిన మైతి వర్గం వారు ఆదివాసీ కుకి, నాగ ప్రజలపై జరుగుతున్న దాడులకు హింసకాండకు మోడి ప్రభుత్వమే సృష్టికర్త అని అన్నారు. కుకి తెగకు చెందిన మహిళను వివస్త్రాలను చేసి అత్యాచారం, హత్య చేయడం దేశంలో ఆదివాసీ ప్రజలకు భద్రత లేదా అనడానికి మణిపూర్‌లో జరిగిన సంఘటనలో ఇందుకు నిదర్శనం ఆదివాసి మహిళగా ఉన్న రాష్ట్రపతి మణిపూర్‌లో జరిగిన సంఘటనలపై స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. మణిపూర్ విధ్వంసాన్ని ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని విజ్ఞప్తి చేశారు.

## రావు పద్మ సమక్షంలో బిజెపిలోకి పలువురు నాయకుల చేరిక

ప్రభాతవార్త- హన్మకొండ:

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి పాలనను జీర్ణించుకోలేక ప్రజలకు సుపరిపాలన అందించడం ఒక్క బిజెపితోనే సాధ్యపడుతుందని అధికార బిఆర్ఎస్ పార్టీ నుండి 62వ డివిజన్ సోమిడి ప్రాంతానికి చెందిన దర్గా పిఎసిఎస్ డైరెక్టర్, బిఆర్ఎస్ నాయకులు కాయిత రాజ్‌కుమార్‌యాదవ్, వైఎస్ఆర్‌టీపీ కాజీపేట మండల అధ్యక్షులు సిరికొండ రామేశ్వరచారి హనుమకొండ హంటర్ రోడ్డులోని బిజెపి జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రావు పద్మ మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపి జెండ ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వాల విధానాల పట్ల ప్రజలకు విసుగెత్తిపోయారని రాభోయే ఎన్నికల్లో కేసిఆర్‌కు ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు.

## కాజిపేటలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన నాయిని

ప్రభాతవార్త- హన్మకొండ:



వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజీపేట పట్టణంలో నేడు కాజీపేట విష్ణుపురి సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం స్థానిక డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకుల కార్యకర్తలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ కాజీపేట ప్రజలకు ప్రతి ఆదివారం సోమవారం కాజీపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాజీపేట ప్రజలకు అందుబాటులో ఉంటానని ఏ సమస్యలు ఉన్నా పార్టీ కార్యాలయంలో తెలియ పర్చవచ్చని కార్యకర్తలకు, అభిమానులకు ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరిగింది. కాజీపేట పార్టీ కార్యాలయ ఇంచార్జిగా, డివిజన్ అధ్యక్షులను కోఆర్డినేట్ చేయడానికి సీనియర్ నాయకులు మహ్మద్ అంకూష్‌ను నియమించడం జరిగిందన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి దాస్యం వినయ్‌భాస్కర్ నాలుగు పర్యాయాలు శాసన సభ్యునిగా ఎన్నికై రాష్ట్ర ప్రభుత్వంలో నేడు చీఫ్‌విప్‌గా ఉంటూ కాజీపేట పట్టణ అభివృద్ధిని విస్మరించాడని ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి నేటికీ కనబడుతుందని టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేళ్లు దాటిన కాజీపేట అభివృద్ధి ఏది అన్నారు. డివిజన్ అధ్యక్షులు పాలడుగుల ఆంజనేయులు, సీనియర్ నాయకులు మహమ్మద్ అంకూష్, మేకల ఉపేందర్, ఇప్ప శ్రీకాంత్, ఆరూరి సాంబయ్య, ఎం.వి రాజు, ఏంవి.సమత్, నాగపూరి లలిత, బుర్ర బాబురావు, ప్రాన్సిస్ రెడ్డి సంగాల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అపోస్తాలిక రాయబారిని మర్యాదపూర్వకంగా కలిసిన చీఫ్‌విప్

ప్రభాతవార్త- హన్మకొండ:

ఫాతిమాలోని బిషప్‌హౌస్‌లో చారిత్రాత్మక నగరానికి విచ్చేసిన భారతదేశ, నేపాల్ అపోస్తాలిక రాయబారి, లియోపోల్డో జీరెల్లి, బొంబాయి అగ్రపీఠ కాపరి ఒస్వల్డ్ కార్డినల్ గ్రేషియాసు గోవా, డామన్ అగ్రపీఠ కాపరి కార్డినల్ ఫిరావో, ఏలూరు అగ్రపీఠ కాపరి జయరావ్‌గార్లను మర్యాదపూర్వకంగా కలిసి మొదటిసారిగా చారిత్రాత్మక నగరానికి విచ్చేసిన సందర్భంగా వారిని సన్మానించి పూలగుచ్ఛం అందజేసిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్. ఓరుగల్లు పీఠ కాపరి ఉడుమల బాలా, టిఆర్వీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు కేవీ. జాన్సన్, తదితరులు పాల్గొన్నారు.

## పండ్ల తోటలకు ఉపాధిహామి ద్వారా ప్రోత్సాహం

పర్వతగిరి, జూలై 23, ప్రభాతవార్త

ఉద్యాన పంటలైన పండ్ల తోటల పంటలకు ఉపాధిహామి పథకం క్రింద ప్రోత్సాహం అందచేయడం జరుగుతుందని మామిడి, జామ, బత్తాయి, డ్రాగన్‌ఫ్రూట్, సీతాఫలం, దానిమ్మ, కొబ్బరి, అల్లనేరేడు, మునిగ సాగు చేయడంలో ఆసక్తి ఉన్న రైతులు ఈ నెల 31 లోపు దరఖాస్తు చేసుకావాలని డివిజన్ ఉద్యాన అధికారి సుస్మిత పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలకు వంద శాతం. సన్న, చిన్నకార్లు రైతులకు 90 శాతం చొప్పున అందించబడుతుందని ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విద్యార్థులు దేశప్రగతికి తోడ్పాటును అందించాలి

- ఆచార్య బన్న ఐలయ్య

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 23 ప్రభాతవార్త :

విద్యార్థులు వ్యాపార రంగంలో రాణిస్తూ దేశప్రగతికి తోడ్పడుతూ అదేవిధంగా సామాజిక విలువలు మానవత విలువలు పెంపొందించేందుకు కృషిచేయాలని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య తెలిపారు. ఆదివారం యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో ఎంబీఏ అండ్ ఎంకాం మొదటి సంవత్సరం విద్యార్థులు ఆఖరి సంవత్సరం విద్యార్థులకు వీడుకోలు ఉత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య హాజరై మాట్లాడుతూ నిర్వహణ, కామర్స్ విద్యార్థులు వ్యాపార రంగంలో రాణిస్తూ దేశ ప్రగతికి తోడ్పడుతు అదేవిధగా సామాజిక విలువలు, మానవతా విలువలు పెంపొందించేందుకు కృషచేయాలని తెలిపారు. అదేవిధంగా విభాగ ఇన్‌చార్జి హెడ్ డా.మాదాసి కనకయ్య మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులను ఉద్దేశించి వారు భవిష్యత్‌లో ఉన్నతస్థాయిలో రాణించాలని, నిర్వహణ రంగంలో స్థిరపడి దేశ అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు డా.మయూరి శ్రీవత్సవ, డా.ఎ.సురేష్, డా.రజని, డా.ఎం.గిరిప్రసాద్, డా.కె.సోమశేఖర్, సీనియర్ విద్యార్థులు బుర్ర గోపాలకృష్ణ, జన్ను వంశీనాథ్, బిలకంటి సందీప్, మానస, దేవరకొండ ప్రశాంత్, కోడూరి సారిక, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.



# మణిపూర్ ఘటనను నిరసిస్తూ ప్రధానమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం

నర్సంపేట, జూలై 23, ప్రభాతవార్త

మణిపూర్ రాష్ట్రంలో జరిగిన కుకీ తెగు చెందిన ఒక మహిళను వివస్త్రం చేసి ఊరేగించి అత్యాచారం, హత్యచేయడం నిరసిస్తూ స్థానిక నర్సంపేటలోని అంబేద్కర్ సెంటర్లో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి మొగిళిప్రతాప్‌రెడ్డి, పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి ఎలకంటి రాజేందర్, పిడిఎస్‌యూ జిల్లా నాయకులు గుర్రం అజయ్ మాట్లాడుతూ మణిపూర్‌లో మైతైయి అనే హిందు మెజారిటీ ప్రజలకు కుకి అనే మైనార్టీ క్రిస్టియన్ తెగకు చెందిన మహిళపై గుంపులు, గుంపులుగా వెళ్లి వారిపై తీవ్రంగా దాడి చేసి వారిని నగ్నప్రదర్శనతో ఊరేగింపు చేసి అత్యాచారం చేసిన అనంతరం హత్య చేయడం తీవ్ర అమానుష సంఘటన అని బిజెపి ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలమైందని అన్నారు. బిజెపి ప్రభుత్వం ఒక మతోన్మాద పార్టీ అని ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ మతం పేరుతో దాడులు చేస్తూ మహిళలపై అత్యాచారాలు చేయడం అనేది బిజెపి ప్రభుత్వ పాలనలో పెరుగుతున్నాయని అన్నారు. మణిపూర్‌లో మహిళపై దాడి చేసి నగ్న ప్రదర్శన చేయడం యావత్తు సమాజం తలదించుకునేలా చేసిందని ఈ సంఘటన జరిగినప్పటి నుంచి భారత ప్రధాని మోడి హోంమంత్రి అమిత్‌షా ఇప్పటి వరకు స్పందించకపోవడం చాలా సిగ్గుచేటని బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని ఉపయోగించుకొని పదవులు పొందిన బిజెపి ఎంపిలు పార్లమెంట్‌లో ఈ విషయం గురించి



మాట్లాడకపోవడం చాలా బాధాకరమని ఈ సంఘటనకు పాల్పడినట్లు వంటి నిందితులను కఠినంగా శిక్షించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలపై దాడులు చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్రంలో కేంద్రంలో గద్దె దించడమే లక్ష్యంగా పనిచేయాలని మణిపూర్ సంఘటనని బాధ్యత వహిస్తూ దేశ హోంమంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎస్‌టియు డివిజన్ కార్యదర్శి కుమార్, పివైఎల్ జిల్లా కార్యదర్శి దనసరి సురేష్, అధ్యక్షులు ఆకుల వెంకటస్వామి, ఉపాధ్యక్షులు సుమన్, రంజిత్‌కుమార్, పివోడబ్ల్యు జిల్లా కార్యదర్శి పూలక్క అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

నర్సంపేట, జూలై 23, ప్రభాతవార్త

దివ్యాంగుల సంక్షేమం ఆర్థిక స్వలంబన కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆదివారం నర్సంపేట క్యాంపు కార్యాలయంలో కేసిఆర్ దివ్యాంగుల పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచుతూ జీవో నెంబర్ 25 విడుదల చేసిన సందర్భంగా జాగృతి దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నూకల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం ఇచ్చి స్వీట్స్ పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని స్వయంగా మాతో కలిసి సంతోషాన్ని పంచుకున్న నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ముందుగా దివ్యాంగులకు ఆదుకుంటుందని ఇంకా అనేక సంక్షేమ పథకాలు త్రీవీలర్ బైకులు బ్యాటరీ సైకిల్ ఇతర అనేక పథకాలు ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు అడ్డరాజు, వికలాంగుల నాయకులు ప్రభాకర్, విజయ్‌రాజు, లక్ష్మయ్య, ఊర్మిళ, రజిత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో....**

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ మరోసారి దివ్యాంగులకు అండగా నిలిచి భరోసా కల్పించాడని తెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర కన్వీనర్,





మీడియా కోఆర్డినేటర్ పల్లకొండ కుమారస్వామి అన్నారు. దివ్యాంగులకు గతంలో పెన్షన్ కంటే అదనంగా మరో వెయ్యి పెంచుతున్నట్లు ఇటీవలే ప్రకటించాడన్నారు. అందుకు సంబంధించిన ఉత్తర్వులు ఆదివారం విడుదల కావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసిఆర్‌కు ఎదురు లేదన్నారు. కులవృత్తిదారులతో పాటు దివ్యాంగులకు, ఒంటరిమహిళలకు, ఆర్థిక భరోసా కల్పించాడన్నారు. ఇలాంటి మహోన్నత వ్యక్తికి ప్రజలు ఎల్లప్పుడు రుణపడి ఉంటారన్నారు.

# రేవూరి సమక్షంలో పలు పార్టీల నుంచి బిజెపిలో చేరిక

నెక్కొండ, జూలై 23, ప్రభాతవార్త

నెక్కొండ మండలం పెద్దకొర్పోలు గ్రామంలో వివిధ పార్టీల నుండి నాయకులు ఆదివారం బిజెపి రాష్ట్ర నాయకులు, నర్సంపేట మాజీ శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాష్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమన్నారు. ప్రతీ కార్యకర్తకు పార్టీ తరుపున గుర్తింపు ఉంటుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమి లేదని, ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామిని నిలబెట్టుకోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో రేవూరి ప్రకాష్‌రెడ్డితో పాటు నెక్కొండ మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్, అంబాలరామ్‌గోపాల్,



వేణుగోపాల్‌రెడ్డి, పులి ప్రసాద్, అనిల్, దయ్యాల వెంకన్న, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# విద్యుద్ఘాతంతో పాడిగేదె మృతి

నెక్కొండ, జూలై 23, ప్రభాతవార్త

విద్యుద్ఘాతంతో పాడిగేదె మృతిచెందిన సంఘటన మండలంలోని గుండ్రపల్లిలో ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన గెల్లె వీరలక్ష్మి అనే రైతుకు చెందిన పాడిగేదె ఆదివారం విద్యుత్ షాక్‌తో మృతిచెందింది. గ్రామ సమీపంలో పొలాల వద్ద పశుగ్రాసం కోసం గేదె వెళ్లగా గత రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి విద్యుత్ తీగలు క్రింద పడి ఉండగా ప్రమాదవశాత్తు ఆ తీగలు తాగి పాడిగేదె మృతి చెందినట్లు బాధిత రైతు తెలిపారు. సుమారుగా తనకు 60వేల రూపాయల నష్టం జరిగిందని ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకున్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

నెక్కొండ, జూలై 23, ప్రభాతవార్త

మండలంలోని ముదిగొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఇంతల్ సతీష్‌రెడ్డి తండ్రి ఇంతల రాజేశ్వర్‌రెడ్డి అనారోగ్యంతో మరణించడంతో మృతదేహానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించి నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదునూరి సాయికృష్ణ, బండి శివకుమార్, మేజర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ఈదునూరి దిలీప్, ముదిగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీధర్‌రెడ్డి, భూమాణి మధుకర్, కోటేశ్వర్, కోరె బాబు, కొమ్మాల రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ప్రజలు ఎప్పుడు బిఆర్ఎస్ వైపే



చెన్నారావుపేట, జూలై 23, ప్రభాతవార్త

సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందిస్తున్న బిఆర్ఎస్ వైపే ప్రజలు ఎల్లప్పుడు ఉంటారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన సుమారు 25 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నుండి ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ అన్ని వర్గాల ప్రజలకు తగిన ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి వివక్షత లేదన్నారు. పల్లె పట్టణం అనే తేడా లేకుండా ప్రజలంతా బిఆర్ఎస్ పార్టీ వైపు అడుగులు వేస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీల అడ్రస్ ఘల్లంతు కావడం ఖాయమన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కార్యకర్తలు పనిచేయాలన్నారు. కొత్తా పాతా అనే తేడా లేకుండా సమన్వయంతో మెలగాలన్నారు. పనిచేసే కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, యువ నాయకుడు కందికృష్ణచైతన్య, గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, తదితరులు ఉన్నారు.

## గాయపడ్డ బాధితుడికి ఆర్థిక సహాయం

చెన్నారావుపేట, జూలై 23, ప్రభాతవార్త



మండలంలోని కాల్‌నాయక్‌తండా గ్రామంలో గాయపడ్డ బాధితునికి ఆర్థిక సహాయం అందించారు. తీజ్ వేడుకలు సందర్భంగా గ్రామానికి చెందిన గుగులోతు రవి గాయపడ్డాడు. ఈ మేరకు గ్రామ సర్పంచ్ బాదావత్ రజిత, హంస వీరన్న బాధితున్ని పరామర్శించి రూపాయలు 2వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోతు రవి, వార్డు సభ్యులు గుగులోతు బిక్కు, కోఆప్షన్ సభ్యుడు గుగులోతు యాకుబ్, భద్రు, కిషన్, రమేష్, నరేష్, స్వామి, వీరు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల సహకారం

చెన్నారావుపేట, జూలై 23, ప్రభాతవార్త

మండలంలోని బోడమాణిక్యతండా గ్రామంలో బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు అండగా నిలిచారు. గ్రామానికి చెందిన చించావత్ సంతోష్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కడికి చేరుకొని సంతోష్ మృతిపట్ల విచారం వ్యక్తం చేశారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు మృతుడి తల్లి లక్ష్మీకి రూపాయలు పదివేలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య నర్సునాయక్, మహబూబ్‌సింగ్ రాథోడ్, భూక్య మోహన్‌నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు వీరన్ననాయక్, చెరువు కొమ్ముతండా గ్రామ పార్టీ అధ్యక్షులు రాందాస్, భద్రునాయక్, రాందన్, నర్సింహ, వెంకట్, వాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బంది డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలి: ఎమ్మెల్యే సీతక్క

## -సీతక్కకి ఘనంగా సన్మానం చేసిన మండల కాంగ్రెస్ నాయకులు

తాడ్వాయి ప్రభాతవార్త:
తాడ్వాయి మండల కేంద్రములో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాలు పెంచాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 18 రోజుల నుండి జరుగుతున్న అఖిలపక్ష సమ్మెలో భాగంగా తాడ్వాయి మండల గ్రామ పంచాయతీల సిబ్బంది చేపట్టిన సమ్మెకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క విచ్చేసి వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ములుగు ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ సిబ్బంది యొక్క వేతనాలు పెంచాలని బిల్ కలెక్టర్లను, పంచాయతీ సహాయ కార్యదర్శిలుగా ప్రకటించాలని, వారి ఉద్యోగానికి శాశ్వత పరిష్కారం చూపి వారిని పర్మినెంట్ చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం తాడ్వాయి మండల పరిధిలో ఉన్న హరిత హోటల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సీతక్కని ఘనంగా శాలువాతో సత్కరించి, సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు జాలపు అనంతరెడ్డి, సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండి.ముజఫర్, సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్ర కోల తిరుపతి, స్థానిక సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, జిల్లా సీనియర్ నాయకులు అరెమ లచ్చు పటేల్, ఏటూరునాగారం బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి, నర్సాపూర్ సర్పంచ్ మంకిడి నరసింహ స్వామి, పంబాపూర్ సర్పంచ్ రాంబాబు, రంగాపూర్ సర్పంచ్ అశ్విని సూర్యనారాయణ, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరీల వెంకన్న, బీసీ సెల్ మండల అధ్యక్షులు యాశాడపు మల్లయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోడి సతీష్కుమార్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు కొర్నబెల్లి నాగమని తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్టీయుటిఎస్ సభ్యత్వ వారోత్సవాలను విజయవంతం చేయాలి

### బిఆర్ఎస్,ఎమ్మెల్యే అభ్యర్థిగా మానేశ్వర్ రావుకే మద్దతు

### పీఆర్టీయు ములుగు జిల్లా అధ్యక్షుడిగా కాసర్ల రమేష్

### పీఆర్టీయుటిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి




మేడారం, జూలై 23, ప్రభాతవార్త :
పీఆర్టీయుటిఎస్ సభ్యత్వ నమోదు వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం లో పీఆర్టీయుటిఎస్ ములుగు జిల్లా శాఖ అధ్యక్షులు దేవులపల్లి సత్యనారాయణ అధ్యక్షతన, సమన్వయకర్త వేం యాకూబ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పింగిలి శ్రీపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రేపటి నుండి జరగబోయే సభ్యత్వ వారోత్సవాలలో ప్రతి పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులందరికీ సంఘం చేసిన కృషిని, పీఆర్సీ సాధించడంలో వయోపరిమితి పెంపు, మరియు 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాతపెన్షన్ వర్తింపజేసేలా సంఘం చేసిన కృషిని వివరిస్తూ సభ్యత్వం స్వీకరించాల్సిందిగా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. రాబోయే కాలంలో మధ్యంతర భృతి ఇప్పించడం, సిపిఎస్ రద్దుకై కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్తున్నామని, పెండింగ్ బిల్లుల సమస్య ఈ నెలాఖరులోపు పరిష్కారం కాకపోతే ఉద్యమ కార్యచరణతో ముందుకు వెళ్తామని శ్రీపాల్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం జిల్లా అధ్యక్షులు దేవులపల్లి సత్యనారాయణ అనారోగ్య కారణాలతో బాధ్యతలను బాధ్యత నుంచి తప్పుకుంటున్నట్లుగా ప్రకటించిన సందర్భంలో ఆయన రాజీనామాను ఆమోదించి అసోసియేట్ అధ్యక్షుడిగా ఉన్న కాసర్ల రమేష్ను అధ్యక్షుడిగా కొనసాగాలని రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ములుగు నియోజకవర్గ శాసన సభ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ నుండి పాయం మానేశ్వర్ రావు అభ్యర్థిగా ప్రకటించాలని దేవులపల్లి సత్యనారాయణ అధ్యక్షతన, సమన్వయకర్త వేం యాకూబ్ రెడ్డి సమక్షంలో 9 మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు ముఖ్య క్రియాశీల సభ్యుల ఆధ్వర్యంలో ఏకగ్రీవ తీర్మాణం చేయడం జరిగింది. పాయం మానేశ్వర్ రావు ఉపాధ్యాయుడిగా ఉంటూనే ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేసి ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. అందులో భాగంగానే ములుగు నియోజకవర్గ అభివృద్ధిపై సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తిగా శాసనసభ్యునిగా ఎన్నికైనట్లయితే నియోజవర్గం అభివృద్ధికి కృషి చేస్తారని, తాము విశ్వసిస్తున్నామని అందుకే పాయం మానేశ్వర్ రావుకు పీఆర్టీయుటిఎస్కు తమ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని జిల్లా కార్యవర్గం తీర్మాణం చేసింది. ఈ కార్య క్రమంలో పత్రిక ప్రధాన సంపాదకుడు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఇన్నారెడ్డి, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రేగూరి సుభాకర్ రెడ్డి, ప్రధానకార్యదర్శి కిరణ్ కుమార్, రాష్ట్ర బాధ్యులు ధర్మయ్య, ముకుందరెడ్డి, భూక్య బాబు రావు, నారాయణ రావు, 9 మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సీనియర్ సభ్యులు, క్రియాశీల సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల పండుగ

వెంకటాపురం(నూగూరు), జూలై23, ప్రభాతవార్త:
మండల పరిధిలోని సూరవీడులో శ్రావణం బోనాలు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు స్థానిక ముత్యాలమ్మ ఆలయం వద్ద అమ్మవారికి బోనాలు సమర్పించి భక్తులు తమ ముడుపులు చెల్లించుకున్నారు.ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు గ్రామస్తులు ఆధ్వర్యంలో మహిళలు బోనాల ఊరేగింపు నిర్వహించారు ఈసందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అమ్మవారికి బోనాలు సమర్పించడం జరుగుతుంది అని అదే విధంగా ఈఏడాది కూడా నిర్వహించాం అన్నారు ప్రజలు అష్ట ఐశ్వర్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నాం అన్నారు ఈకార్యక్రమంలో రిటైర్డ్ ఓఎస్డి ఆవుల సత్యనారాయణ,ఆడిటర్ శ్రీనివాసరావు,రాజనాల జగన్,పిల్లల



జయసింహా,లీలరాణి,సత్యనారాయణ,సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యూనియన్ అవిర్భావ దినోత్సవం

వెంకటాపురం(నూగూరు), జూలై23, ప్రభాతవార్త:
భారతీయ మజ్దూర్ సంఘ్ ముత్యలమ్మ ఆటో యూనియన్ అవిర్భావ దినోత్సవం మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు.సంఘం యొక్క జెండాను యూనియన్ అధ్యక్షుడు తాటిశెట్టి రాజన్న అవిష్కరించారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి చెరుకూరి సతీష్కుమార్,యూనియన్ జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్ హాజరైయ్యారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్లో ప్రతి కార్మికుడు సంఘటితంగా ఉండి ఆటోకార్మికుల సమస్యల కోసం పోరాడాలని వారి సమస్యలను తీర్చేందుకు కమిటీ సభ్యులు తోడ్పాడాలన్నారు ఈకార్యక్రమంలో భాజపా నాయకులు సంక హేమసుందర్,జల్లిగంపల



లక్ష్మీపతి,యూనియన్ నాయకులు పాల్గొన్నారు.




# విద్యుత్‌షాక్‌తో దుక్కిటెద్దు మృతి

ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త :



విద్యుత్‌షాక్‌తో ఓ ఎద్దు మృతిచెందిన ఘటన ఏటూరునాగారం మండలంలో కోయగూడ ఎల్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో చోటుచేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం లంబాడీ తండా గ్రామానికి చెందిన రైతు బొల్లే రాజు గ్రామంలోని వ్యవసాయ క్షేత్రంలో మధ్యాహ్నం మేత మేస్తున్న సమయంలో హఠాత్తుగా విద్యుత్ వైర్లు తెగి ఎద్దుకు తాకడం వలన ఎద్దు అక్కడిక్కడే మృతిచెందింది. సుమారు ఎద్దు విలువ రూ.70వేల వరకు ఉంటుందని, ప్రభుత్వమే తనను ఆదుకోవాలని బాధితుడు రాజు కోరుతున్నాడు.

# ఐజేయు జిల్లా కమిటీలో కన్నాయిగూడెం జర్నలిస్ట్‌లకు స్థానం

కన్నాయిగూడెం ప్రభాతవార్త:
ములుగు జిల్లా కేంద్రంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం ప్రథమ మహాసభను ఆదివారం ఐజేయు జిల్లా కన్వీనర్ ఎండి.షఫీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు నగునూరి శేఖర్ హాజరయ్యారు. సమావేశం అనంతరం ములుగు జిల్లా నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ములుగు జిల్లా కమిటీలో కన్నాయిగూడెం నుంచి జనగాం దుర్గారావు(వార్త)ను జిల్లా సహాయకార్యదర్శిగా, పంతంగి నాగరాజు(మన తెలంగాణ)ను జిల్లా ఎలక్షన్ కమిటీ మెంబర్స్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం దుర్గారావు, నాగరాజు మాట్లాడుతూ.. తమకు జిల్లా కమిటీలో అవకాశం కల్పించినందుకు రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. యూనియన్ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడతామని అన్నారు. తమ ఎన్నికకు సహకరించిన, మండల, జిల్లా తోటి జర్నలిస్ట్‌లకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం జర్నలిస్ట్‌లు చిరంజీవి, రాజు రాజబాబు, మహేషన తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబాలకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే సీతక్క

తాడ్వాయి ప్రభాతవార్త:
ఆదివారం తాడ్వాయి మండలం ఊరట్టం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కోటి నరసింహులు కుమారుడు కోటే జశ్వంత్(15) ఇటీవల కిడ్నీ వ్యాధితో మరణించగా ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క వారి దశదిన కర్మలకు హాజరై వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు జాలపు అనంతరెడ్డి, సహకర సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ.ముజాఫర్, తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, జిల్లా సీనియర్ నాయకులు అరెమ్ లచ్చు పటేల్, సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చర్ప రవీందర్, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరీల వెంకన్న, జిల్లా సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, సింగిల్ విండో డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుబీమా కొరకు ధరఖాస్తులు చేసుకోవాలి

### జిల్లా వ్యవసాయాధికారి ఛత్రునాయక్

### లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

### రైతులకు సన్మానం-రెయిన్ కోట్లు పంపిణి




**గూడూరు, జూలై 23, ప్రభాతవార్త**

నూతనంగా అటవీ హక్కు పత్రాలు పొందిన పోడు రైతులు రైతు బీమా పథకం అమలు కొరకు తప్పనిసరిగా వ్యవసాయాధికారులకు ధరఖాస్తులు సమర్పించాలని జిల్లా వ్యవసాయాధికారి ఛత్రునాయక్ కోరారు. మండలంలోని అప్పరాజుపల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ మహబూబాబాద్ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రైతు అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆగస్టు 5 లోపు ధరఖాస్తులు చేసుకున్న రైతులకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. ధరఖాస్తు పత్రాలతో పాటు నామినీల ఆధార్ కార్డు ప్రతులను సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారులకు అందజేయాలన్నారు. ప్రస్తుతం వరి సాగు నారు దశలో ఉన్నందున్న నాట్లు వేయడానికి వారం రోజుల ముందు ఎకరానికి సరిపడే నారు మడిలో ఒక కేజి కార్బోఫైరాన్ 3జి గుళికలను వేసుకోవాలన్నారు. దీని వల్ల పంటలో కాండం తొలిచే పురుగు సమస్య తగ్గుతుందన్నారు. ఇప్పటి వరకు కూడా నారు పోయని రైతులు ఉంటే స్వల్పకాలిక రకాలను నారుమడి లేకుండా నేరుగా వెదజల్లే పద్దతిని అవలంబించవచ్చున్నారు. ఆయిల్ ఫామ్ పంటలు పండించడానికి ప్రభుత్వం చాలా రకాల సబ్సిడీలు అందజేస్తున్నదని, మొదటి మూడు సంవత్సరాలు మెయింటినెన్స్ కొరకు ఎకరానికి రూ.4వేలు కూడా ఇవ్వడం జరుగుతుందని, రైతులు ఆయిల్‌ఫాం సాగు వైపు మొగ్గ చూపాలన్నారు.

**రైతులకు సన్మానం... కూలీలకు రెయిన్ కోట్లు...**

గ్రామానికి చెందిన ఐదుగురు ఉత్తమ రైతులను ఎంపిక చేసి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అధికారుల చేతుల మీదుగా వారికి సన్మానం చేసారు. మెమెంటోలు అందజేసి శాలువాలతో సత్కరించారు. నూతన వ్యవసాయ విధానంలో అవసరమైన మెళుకువలు పాటించి అధిక దిగుబడులు సాధించిన రైతులను ఇందుకు ఎంపిక చేసారు. లయన్స్‌క్లబ్ సన్మానించిన వారిలో పింగిలి వెంకట్‌రెడ్డి, ఇస్లావత్ పాంద్యా, చిలుకూరి రాజు, కమరం వెంకన్న, మేకల వెంకన్న అనే రైతులు ఉన్నారు. ఇదిలా ఉండగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 150 మంది వరి నాట్లు వేసే కూలీలకు రెయిన్‌కోట్లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమాలు చేపట్టిన మహబూబాబాద్ లయన్స్‌క్లబ్ వారికి జిల్లా వ్యవసాయాధికారి కృతజ్ఞతలు తెలిపారు. అప్పరాజుపల్లి గ్రామపంచాయతి కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్‌కుమార్, సర్పంచ్ మాధవపెద్ది విజయశ్రీ, ఎడిఎ లక్ష్మినారాయణ, ఎఓ రాకేష్, ఎఇఓ పున్నంచందర్‌లతో పాటు పలువురు లయన్స్‌క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వెంకటాపురం నూతన సిఐగా కుమార్

**వెంకటాపురం(నూగూరు), జూలై 23, ప్రభాతవార్త:**



వెంకటాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా అదివారం నాడు బండారి కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇప్పటివరకు వరంగల్ కమిషనరేట్‌లో బాద్యతలు నిర్వర్తించారు ఈసందర్భంగా నూతన సిఐకి స్దానిక పోలీస్ సిబ్బంది అయనకు సాదర స్వాగతం పలికారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో నిర్లక్ష్యం వహించకుండా ఎల్లవేళల అందుబాటులో ఉంటాను అని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే సమస్యలు ఎక్కడ ఉత్పన్నమైన ఉపేక్షించేది లేదని పిర్యాదుదారులు నేరుగా పోలీస్‌స్టేషన్‌కి వచ్చి పిర్యాదు చేయవచ్చు అని మద్యవర్తుల మాటలు నమ్మి మోసపోవద్దు అన్నారు. గతంలో మండలంలో సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తించిన అనుభవం అయనకు ఉంది. ఇప్పటి వరకు సిఐగా ఇక్కడ బాధ్యతలు నిర్వర్తించిన కాగితోజు శివప్రసాద్ బదిలీల్లో భాగంగా ములుగు సిసిఎస్ బదిలీ అయ్యారు.

# ఉత్తమ ఉపాద్యాయ అవార్డుతో సన్మానం



**నడికూడ, ప్రభాతవార్త:**

నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాద్యాయుడు పోలంపల్లి విజేందర్‌ను తెలంగాణ ప్రాంత ఉపాద్యాయ సంఘం హన్మకొండ జిల్లా శాఖ వారు గురుపూజోత్సవ సందర్భంగా హన్మకొండలోని ఏబివిపి కార్యాలయంలో జిల్లా ఉత్తమ ఉపాద్యాయ అవార్డుతో హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ఉపాద్యాయ యంఎల్‌సిఎవి యన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ అవార్డు ఇచ్చిన తెలంగాణ ప్రాంత ఉపాద్యాయ సంఘం హన్మకొండ జిల్లా శాఖ వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాద్యాయుడు విజేందర్‌ను మండలంలోని పలువురు అబినందనలు తెలిపారు.

# అమలుకు నోచుకోనీ సీఎం హామీలు

### ఎమ్మెల్యే సీతక్క

**ఏటూర్‌నాగారం, జూలై 23, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని వరదముంపు లోతట్టు ప్రాంతాలను ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ గత సంవత్సరం వరదల సమయంలో సీఎం కేసీఆర్ రామన్నగూడెం పుష్కరఘాట్ ను మరియు వరద ముంపు ప్రాంతాలను సందర్శించి రూ. 1000 కో ట్లతో శాశ్వత నిర్మాణాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ నేటికీ పురోగతి లేదని, హామీలు ఇవ్వడం తప్ప అమలు చే యడం లేదని అన్నారు. కరకట్టకు శాశ్వత నిర్మాణాలు చేపట్టాలని పలుమార్లు విన్నవించినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. మండల కేంద్రంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలకు కోడి పుంజుల అంగడి స్థలాన్ని కేటాయించి ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసెంబ్లీ కో ఆర్డినేటర్ ఇర్స వడ్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు, జెడ్పిటీసీ గుడ్ల శ్రీలత దేవేందర్, ఆయూబ్‌ఖాన్, ఖలీల్‌ఖాన్, వావిలాల చిన్న యల్లయ్య, మండల అధికారి ప్రతినిధి ముక్కెర లాలయ్య, ఉప సర్పంచ్ కర్ల అరుణ, రాధిక, కాంగ్రెస్ నాయకులు, కార్యరక్తలు పాల్గొన్నారు.



# శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి..

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్‌పి పి.కరుణాకర్



**భూపాలపల్లి క్రైమ్, జూలై 23, ప్రభాతవార్త**

శాంతి భద్రతలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా నూతన ఎస్‌పి పుల్ల కరుణాకర్ అన్నారు. ప్రజలకు పోలీసు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, బాధితులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఆదివారం జిల్లా కేంద్రానికి చేరుకున్న ఎస్‌పి సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్‌పిగా చార్జీ తీసుకున్నారు. ఈసందర్భంగా ఎస్‌పి కరుణాకర్ మాట్లాడుతూ..సామాన్య ప్రజలకు ఎస్‌ఐ మొదలుకొని జిల్లా పోలీస్ అధికారుల వరకు అందుబాటులో ఉంటారని, పోలీస్ స్టేషన్‌లకు న్యాయం కోసం వచ్చే బాధజతులు మధ్యవర్తులను ఆశ్రయించవద్దని ఎస్‌పి సూచించారు. బాధితులకు, పేదలకు అండగా ఉండేందుకు పోలీసు వ్యవస్థ ఉందని, చట్ట పరిధిలో బాధితులకు న్యాయం చేస్తామని ఎస్‌పి అన్నారు. మహిళల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపడుతామని, జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తామని, వామపక్ష తీవ్రవాదంతో పాటు, అసాంఘీక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని ఎస్‌పి హెచ్చరించారు. అనంతరం జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది నూతన ఎస్‌పిని కలిపి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి, కాటారం డిఎస్‌పిలు అడ్లూరి రాములు, గడ్డం రామ్మోహన్ రెడ్డి, జిల్లా పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ పులిగిల్ల గ్రామ ప్రధానకార్యదర్శిగా మహేందర్

**నడికూడ, ప్రభాతవార్త:**




నడికూడ మండలం పులిగిల్ల గ్రామ బీఆర్‌ఎస్ పార్టీ ప్రధానకార్యదర్శిగా గ్రామానికి చెందిన అల్లె మహేందర్ ఎన్నికయ్యారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు పులిగిల్ల గ్రామంలో గ్రామ కమిటి ఆద్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి గ్రామ బీఆర్‌ఎస్ ప్రధానకార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల పార్టీ అద్యక్షుడు దుర్శెట్టి చంద్రమౌళి తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు పని చేస్తూ పార్టీ గెలుపుకు కృషి చేయాలని తెలిపడం జరిగిందన్నారు. ఈ నియామకానికి సహకరించిన పార్టీ మండల నాయకులకు, గ్రామ నాయకులకు మహేందర్ దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ బొల్లె బిక్షపతి, గ్రామ పార్టీ అద్యక్షుడు ఐలయ్య, గ్రామ పాలకవర్గం, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ఆరోగ్య తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

### చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

**ప్రభాతవార్త- హన్మకొండ:**

ఆరోగ్య తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని హనుమకొండ జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందినటువంటి సీఎం సహాయనిధి చెక్కులను చీఫ్‌విప్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యం భారినపడి ఇబ్బంది పడుతున్నటువంటి వారికి వారి వైద్య ఖర్చుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం సహాయనిధి చెక్కులను అందిస్తుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన 14 మందికి రూ. 11,03,500 చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు బిఆర్‌ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.



# కేటీఆర్ జన్మదిన వేడుకలకు హాజరు కావాలి

**భీమదేవరపల్లి జూలై 22 ప్రభాతవార్త:**

కేటీఆర్ జన్మదిన వేడుకలకు మండల బిఆర్‌ఎస్ పార్టీ హాజరుకావాలని మండల అధ్యక్షుడు మర్పాటి మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం వివేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కేటీఆర్ జన్మదిన వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే సతీష్ బాబు హనుమకుండ జిల్లా జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ ముఖ్య అతిథులుగా అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉదయం 10 గంటలకు హాజరు అవుతున్నందున అన్ని గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు మండల కో ఆప్షన్ సభ్యులు టిఆర్‌ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు టిఆర్‌ఎస్ యూత్ అన్ని గ్రామాల ఆధ్యక్షులు పార్టీ అన్ని గ్రామాల కార్యదర్శులు రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్లు మండల మహిళ నాయకురాలు నాయకులు యువకులు టిఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొని జన్మదిన వేడుకలు విజయవంతం చేయాలని కోరారు.

# శిథిలావస్థకు చేరుకున్న ఇండ్లకు కొత్త రంగులు

## నోటీసులు అందుకున్న వారికి కలర్ఫుల్ సలహా ఇస్తున్న వారెవరు

## సమావేశాలకే తప్ప ప్రాణాలు పోతున్న పట్టించుకోని బల్దియా అధికారులు

## ఎప్పటిలాగే స్థానిక కార్పొరేటర్లతో యాజమానులు సమన్వయం

ప్రభాతవార్త పోచమ్మమైదాన్:

ఇటీవల వార్త కథనాలకు స్పందించిన బల్దియా కమీషనర్ నగరంలో శిథిలావస్థకు చేరుకున్న భవనాల యజమానులకు కమీషనర్ ఆదేశాల మేరకు అధికారులు వారికి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే నోటీసులు అందుకున్న కొంత మంది యజమానులు ఆయా స్థానిక కార్పొరేటర్లను సంప్రదించడం మొదలుపెట్టారు. కాగా పాత ఇండ్ల యజమానుల గోడు విన్న స్థానిక కార్పొరేటర్లు వాటిని అంతంగా పట్టించుకోనవసరం లేదని వారికి హితువు పలుకడమే కాకుండా బల్దియా ఉన్నతాధికారి సలహాతో ఆయా డివిజన్లకు సంబంధించిన కొంత మంది బల్దియా అధికారులు, సిబ్బంది సూచనలతో కూలిపోయే ఇండ్లకు కొత్త రంగులు వేసుకోమని కలర్ఫుల్ సలహాలు ఇస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. బల్దియా ఇచ్చిన నోటీసులకు స్పందించిన కొంత మంది పాత భవన యజమానులు నగరంలో ఇప్పటీకే కొన్ని పాత భవనాలను వారే స్వచ్ఛందంగా తొలగించు కోవడం హర్షనీయం. అయినప్పటికీ 12, 24, 25, 26, 27, 28 డివిజన్లతో పాటు నిత్యం అత్యంత రద్దీతో ఉండే ప్రాంతాలైన మండి బజార్ నుండి స్టేషన్ రోడ్డు వరకు మెయిన్ రోడ్డు పక్కనే దాదాపు 80 ఏండ్లకు పైబడిన పాత భవనాలు అధిక సంఖ్యలో ఉన్నాయని వీటి యజమానులు లక్షల్లో అడ్వాన్సులు నెల నెలా వేలల్లో కిరాయి వస్తున్నాయని గత సంవత్సరం మండిబజార్లో రాత్రికి రాత్రే పాత భవనాలు కుప్ప కూలీ 5 గురి ప్రాణాలు బలిగొన్న సంఘటనను కూడా మరిచి స్థానిక కార్పొరేటర్ల సలహాలు అధికారులు సూచనలతో వీటిలో కొన్నింటికి పై పైన మరమ్మత్తులు చేయించి రంగులతో కాస్తంగా కొత్త భవనాలుగా కనబడే విధంగా రూపుదిద్దుతున్నారని బహిరంగంగా స్థానికులు చెప్పుకుంటున్నారు. సమావేశాలలో పాల్గొనడమే తప్ప ఇటువంటి సున్నితమైన అంశాలను ఈ ప్రాంత పరిధికి సంబంధించిన కాశిబుగ్గ సర్కిల్ వన్ కార్యాలయ డిప్యూటి కమీషనర్, సంబంధిత అధికారులు ఇప్పటి వరకు ఈ సమస్యలపై దృష్టి సారించకపోవడం గమనార్హం. ఇప్పటికైనా గతంలో జరిగిన సంఘటనలు దృష్టిలో పెట్టుకొని బల్దియా కమీషనర్ ప్రజలకు మేలు జరిగే విధంగా నగరంలో ఉన్న ఆయా స్థానిక కార్పొరేటర్ల సమన్వయంతో టౌన్ ప్లానింగ్ అధికారులు, డివిజన్ల పరిధిలోని బిల్డింగ్ ఇన్స్పెక్టర్ ఆర్‌వోలతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించాలని ప్రజా సంఘాలు, నగర ప్రజలు కోరుకుంటున్నారు.







# వరంగల్ వార్త

## నీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా చూడాలి

### నగర మేయర్ గుండు సుధారాణి

### 35 డివిజన్లో క్షేత్రస్థాయి పర్యటన



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

నగరంలో పెరుగుతున్న జనాభకు అనుగుణంగా నీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం కలుగకుండా చర్యలు చేపడుతున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. ఈ సందర్భంగా బల్దియా పరిధిలోని 35వ డివిజన్‌లో గల సాయి గణేషన కాలనీ ప్రాంతాలలో మేయర్ ఆదివారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఇంతకు ముందు కాలనీలో పర్యటించే క్రమంలో తక్కువ పీడనం(ప్రెషర్)తో తాగునీటి నల్లాల ద్వారా నీరు వస్తుందని కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ మేయర్ దృష్టికి తీసుకురాగా స్పందించిన మేయర్ అధికారులను ఆదేశించి అక్కడ వాల్వ్ ఏర్పాటు చేసి పీడనం పెంచి నీటి సరఫరా సక్రమంగా కొనసాగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించి పూర్తి చేసిన నేపథ్యంలో ఆదివారం క్షేత్ర స్థాయిలో అట్టి ప్రాంతాలలో పర్యటించి దరిమిలా స్థానికులను కలిసిన క్రమంలో తమ సమస్యను పరిష్కరించడంలో చొరవ చూపిన మేయర్‌కు డివిజన్ కార్పొరేటర్‌కు స్థానిక ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికంగా రోడ్డు వేయించాలని అక్కడికి కాలనీ వాసులు, మేయర్‌ను కోరగా రోడ్డు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అక్కడే ఉన్న నాలాను పరిశీలించిన మేయర్ మాట్లాడుతూ అట్టి నాలాను పూర్తి స్థాయిలో డి సిల్టింగ్ చేయించాలని ఇంజనీరింగ్ శానిటేషన్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ సీఎం మెచ్‌వో డా.రాజేష్, డీ.ఈ రవికిరణ్, ఏఈ. హబీబ్, శాటీనరీ ఇన్‌స్పెక్టర్ సంపత్‌రెడ్డితో పాటు స్థానికులు పాల్గొన్నారు.

# పేదలకు భరోసా నాగుర్ల యువసేనా

నడికూడ,ప్రభాతవార్త:

పరకాల నియోజక వర్గంలోని నడికూడ మండల కేంద్రానికి చెందిన జంగిలి ఉపేంద్ర అనే ఒంటరి మహిళ ఆనారోగ్యానికి గురై ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటుందన్న విషయం తెలుసుకున్న నాగుర్ల యువసేనా నాయకులు ఆమెను కలిసి ఆర్థిక సాయం చేసి దాతృత్వం చాటుకున్నారు.మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఉపేంద్ర గత 30 సంవత్సరాలుగా తాత్కాళికంగా స్వీపర్‌గా పని చేస్తూ జీవనం కొనసాగిస్తుంది.ఇటీవల ఆమె అనారోగ్యానికి గురి కాగా వైద్య ఖర్చులకు డబ్బులు లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండడంతో ఆమెను కలిసి వైద్యానికి,బలవర్ధకమైన ఆహారానికి అవసరమైన ఖర్చులను ఆమెకు అందించారు.ఈ సందర్భంగా ఆమె వారికి కృతజ్ఞతలు తెలియజేసింది.తనకంటూ ఎవరూ లేని సమయంలో మేమున్నామంటూ నాగుర్ల యువసేనా నాయకులు ఆనారోగ్యంతో ఉన్న ఆమెకు వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం చేయడం చాలా గొప్ప విషయమని వారిని గ్రామస్తులు అభినందిస్తున్నారు.నాగుర్ల వెంకన్న కూడా ఆమెకు మెరుగైన వైద్యం కోసం సహాయ సహకారాలు అందిస్తానని చెప్పినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగుర్ల యువసేనా నాయకులు వరికెల కిషన్‌రావు,లోకటి నగేష్,లోనె సతీష్,సురావు చిరంజీవి,గోనెల రమేష్,జంగిలి ఎల్లయ్య,తాళ్ళ సంపత్,తాళ్ళ వంశీ,నారగాని రఘుపతి,కన్నెర కేశవ్,కిన్నెర అంజి తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనుల జాప్యంపై ఆగ్రహం

## పలుశాఖల అధికారులపై ఎంపీపీ మండిపాటు

## వాడివేడిగా మండల సర్వసభ్య సమావేశం

వేలేరు జూలై22 ప్రభాతవార్త:

మండల అభివృద్ధి పనుల జాప్యంపై పలు శాఖల అధికారులపై ఎంపీపీ సమ్మిరెడ్డి మండిపడ్డారు. ఆదివారం వేలేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో ఎంపీపీ కేశిరెడ్డి సమ్మిరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు శాఖల అధికారులు వారి ప్రగతి నివేదికను చదివి వినిపించారు. మండల వ్యవసాయ అధికారి పద్మ తమ ప్రగతి నివేదికను వినిపిస్తూ రైతులకు సకాలంలో పంట పెట్టుబడి సాయం రైతుబంధు సకాలంలో ఎరువులు విత్తనాలు అందించినట్లు తెలిపారు. పంట నష్టం డబ్బులు సైతం త్వరలో రైతులకు చెల్లిస్తామని రైతులకు రైతు వేదికలలో ఏ.ఆ.ఓలు అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. రైతులు వరి పత్తి కాకుండా ఇతర పంటలపై కూడా దృష్టి సారించాలని తోటల పెంపకం పై ప్రభుత్వం రాయితీలు కల్పిస్తుందని దీనిని సద్వినియోగం చేసుకో వాలని కోరారు. అనంతరం ఎంపీపీ సమ్మిరెడ్డి మాట్లాడుతూ రైతు దినోత్సవ వేడుకలను విజయంతం చేసినందుకు వ్యవసాయ అధికారులను ఎంపీపీ అభినందించారు. అనంతరం వేలేరు పి.హెచ్.సి పరిధిలో సబ్ సెంటర్ల నిర్మాణంపై జాప్యం వహిస్తున్న వైద్యాధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని మండలంలోని పలు గ్రామాల్లో చెరువులు కుంటలు ఆక్రమణకు గురవుతున్న ఇదిగేషన్ అధికారులు రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. గ్రామాల్లో పాడుబడిన విద్యుత్తు స్తంభాలను గ్రామాల్లో పాడుజడిన విద్యుత్తు స్తంభాలను మార్చడంలో విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మండలంలోని పలు గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని సభ దృష్టికి పలువురు సర్పంచులు కోరగా ఆర్టీసీ అధికారులను బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను పరిశీలించి మన ఊరు మనబడి పనుల్లో నాణ్యత లోపించిందని మండల విద్యాశాఖ అధికారిపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సంపత్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కాయిత మాధవరెడ్డి, ఎంపీవో విమల, కో ఆప్షన్ జానీ, ఎంపీటీసీ లు జ్యోతి, సంధ్య, వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు గోడల రాజిరెడ్డి, గాదె ధర్మారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# మాదిగ విశ్వరూపం మహాసభ విజయవంతం చేయాలి

## ఎంప్లాయిస్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా ఇంచార్జ్ పల్లె ఉరయ్

వరంగల్ జూలై22 ప్రభాతవార్త:

ఎస్సీ వర్గీకరణ ఉద్యమం గత 29 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నారని ఎస్సీ వర్గీకరణ సాధించేవరకు మాదిగ ఉద్యోగులు అండగా నిలువాలని వరంగల్ జిల్లా మాదిగ ఉద్యోగుల సమైక్య ఇంచార్జ్ పల్లె ఉదయ మాదిగ అన్నారు. వరంగల్ మున్సిపాలిటీ ఆఫీస్ నందు ఎం.ఈ.ఎఫ్ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్యంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం హైదరాబాద్ ఆగస్టు రెండవ వారంలో మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా హన్మకొండ దయాకర్ మాదిగ, జన్ను అనిల్ మాదిగ, నక్కరాజు మాదిగ, కొమ్ముల చంద్రకాంత్ మాదిగ, జన్ను అఖిల్ మాదిగ, ఆరేపెల్లి అదవింద్ మాదిగ, జన్ను కుమార్ మాదిగ, ఇనగాల భాస్కర్ మాదిగ, ఎర్ర నూకల నాగేశ్వర్ మరియు తదితరులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# జనగామ వార్త

# మణిపూర్ ఘటనపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలి



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

మణిపూర్ ఘటనపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలని, నిందితులను కఠినంగా శిక్షించి ఉరితీయాలని సేవాలాల్ సేన నర్మెట మండల అధ్యక్షుడు ధరావత్ రమేష్‌నాయక్ డిమాండ్‌చేశారు. ఆదివారం సేవాలాల్ సేన ఆధ్వర్యంలో మణిపూర్ రాష్ట్రంలో హింసాత్మకంగా చెలరేగుతున్న సంఘటనపైన మహిళలను నగ్నప్రదర్శన చేసి సామూహిక అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని నర్మెట మండలకేంద్రంలో సేవాలాల్‌సేన ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు బానోతు మహేందర్, మండల అధ్యక్షులు ధరావత్ రమేష్‌నాయక్ మాట్లాడుతూ కొన్ని నెలల నుంచి మణిపూర్‌లో జరుగుతున్నటువంటి గిరిజనులు గిరిజనేతరుల మధ్య దాడులు హింసలు మానభంగాలు జరుగుతున్నా బీజేపీ పాలిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొద్దునిద్రను వహిస్తున్నాయని విమర్శించారు. సంఘటనలపై శాంతియుత నెలకొల్పే విధంగా ప్రభుత్వం అనుసరించాలని అక్కడ పౌరులకు రక్షణ కల్పించాలని మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు అవమానియ సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్‌నాయక్, నర్మెట మండలఅధికార ప్రతినిధి బానోత్ రమేష్‌నాయక్, సేవాలాల్ సేన నాయకులు మోహన్, అరుణ్‌నాయక్, సేవాలాల్ సేన మల్కాపేట గ్రామ అధ్యక్షుడు సురేష్, ప్రవీణ్, లకావత్‌ప్రవీణ్, అర్జున్, జిల్ల విద్యార్థిసంఘం రాజేందర్, తరుణ్, తేజ్ పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యానికి సీఎంకేసీఆర్ భరోసా

**-కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన పార్టీనాయకులు**

స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 23 ప్రభాతవార్త :



ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ వసతి గృహాలతోపాటు గురుకులాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు చెల్లించాల్సిన మెస్ చార్జీలను 26శాతం పెంచినందుకు డివిజన్‌కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహం విద్యార్థులతో కలిసి బీఆర్ఎస్‌వీ నియోజకవర్గ ఇన్‌చార్జి లకావత్ చిరంజీవి నాయక్, మండల అధ్యక్షుడు బొంకూరి మహేష్, సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా చిరంజీవి నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్లలో గురుకులాల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మరింత నాణ్యమైన భోజనం అందించడంతోపాటు డైట్ చార్జీలను పెంచడం హర్షణీయమన్నారు. విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని హాస్టళ్లలో చదువుకుంటున్న విద్యార్థులకోసం సన్నబియ్యంతో అన్నంపెడుతూ వారికి నాణ్యమైన విద్యతోపాటు చక్కటి భోజనాన్ని కూడా ఇప్పటికే అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు మరింత గొప్పగా భోజన వసతులను కల్పించేందుకు అనుగుణంగా మెస్‌చార్జీలు పెంచారని అన్నారు. అదేవిధంగా ఎస్సీ,ఎస్టీ మైనార్టీ, బీసీవెల్ఫేర్ శాఖలతోపాటు మోడల్‌స్కూల్, గిరిజన ఆశ్రమ పాఠశాల, కస్తూర్బాగాంధీ పాఠశాల, గురుకులాల్లో 3,214హాస్టళ్లలో చదువుతున్న 7.5లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంపై విద్యార్థిసంఘాల నాయకులు, విద్యార్థులు సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ నాయకులు, హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బహుజనుల రాజ్యాధికారం కోసం పనిచేయాలి

పాలకుర్తి, జూలై 23 ప్రభాతవార్త :

నియోజకవర్గంలో నీలిజెండా ఎగురవేయడానికి బహుజనులు రాజ్యాధికారం కోసం పనిచేయాలని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి రత్నం అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో బీఎస్పీ నియోజకవర్గ కమిటీ సమీక్ష సమావేశం నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ బహుజన్ సమాజ్‌పార్టీ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి ప్రతీ ఒక్కరు బీఎస్పీని ఆదరిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో బీఎస్పీ జెండా ఎగురవేయడానికి ప్రతీ ఒక్కరు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజులలో తెలంగాణలో బీఎస్పీ అధికారంలోకి రావడం ఖాయమని, నియోజకవర్గం 60రోజులు బీఎస్పీ కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిద్దయ్య, శ్రీశైలం, దేవన్న, ప్రవీణ్, ప్రసాద్, భాస్కర్, అనిల్‌కుమార్, మండలశాఖ అధ్యక్షుడు చెరిపల్లి కుమార్, సంపత్‌కుమార్, రంజిత్‌కుమార్, రాజేశ్వరి, శ్రీనివాస్, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

పాలకుర్తి, జూలై 23 ప్రభాతవార్త :



రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభమై పదిహేనురోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ప్రభుత్వ విద్యారంగ సమస్యల పరిష్కారం చేయడం లేదని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్.మూర్తి అన్నారు. ఆఇవారం మండలకేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠవాలల్లో యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు అందిస్తామని చెప్పి ఇప్పటికీ రాష్ట్రంలో యూనిఫామ్స్ నేటికి రాలేదని అన్నారు. విద్యార్థులకు రెండు జతలు యూనిఫామ్స్ ఇస్తామన్నా ఇప్పటికీ అందించలేదని అన్నారు. కార్పోరేట్, ప్రైవేటు విద్యాసంస్థలు విచ్చలవిడిగా లక్షలాది రూపాయలు వసూళ్ల చేస్తున్నారని ఇంజనీరింగ్, మెడికల్ సిట్లకు ఫీజుల రెగ్యులేషన్ ఉందని, పాఠశాల ఇంటర్ కళాశాల ఫీజులు నియంత్రణ లేదు. ఫీజు నియంత్రణ చట్టం చేయాలని డిమాండ్‌చేశారు. బీసీ వసతిగృహాలకు ఆన్‌లైన్ పద్ధతిలో ప్రవేశాలు జరిపే పద్ధతిని వెనక్కి తీసుకోవాలని పాత పద్ధతిలో ప్రవేశాలు నడిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్మభిక్షం, సందీప్, లవకుమార్, రమేష్, విప్లవ్‌రెడ్డి, విఘ్నేష్,సాయిరామ్, సాగర్, పవన్ పాల్గొన్నారు.

## కృష్ణవేణి చదువుకు కడియం ఫౌండేషన్ ద్వారా ఆర్థికసాయం

చిల్పూర్, జూలై 23 ప్రభాతవార్త :

మండలంలోని రాజవరం గ్రామంలో భాగ్యలక్ష్మి మనుమరాలు రాసమల్ల కృష్ణవేణికి పాలిటెక్నిక్ డిప్లమా పై చదువుల నిమిత్తం ఆదివారం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ కడియం ఫౌండేషన్ ద్వారా రూ.30వేలు అందించార. అనంతరం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మాట్లాడుతూ పేద కుటుంబాల్లో సరస్వతి కటాక్షంతో జన్మించిన విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల చదువుకోసం ఆర్థికసాయం అందించాలని కడియం ఫైండేషన్ ద్వారా తమవంతు సహాయంగా పేద విద్యారుల ఉన్నత చదువులకు ఆర్థికసాయం అందించే ప్రయత్నం చేస్తా అని తెలిపారు. కార్యక్రమంలో రాజవరం ఎంపీటీసీ మారుపెల్లి లలితాదేవి, శ్యాంసుందర్‌రెడ్డి, పాగాల సుదర్శన్‌రెడ్డి, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి ఇల్లేందుల విజయ్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# ముదిరాజులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి

స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 23 ప్రభాతవార్త :

ముదిరాజులు రాజకీయంగా ఎదగాలంటే వారికి రాజకీయంగా ప్రాధాన్యత కల్పించాలని ముదిరాజ్ మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో గట్టయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న జనాభాలో 13.8శాతం అనగా 55-60లక్షల జనాభాలో అతిపెద్ద కులంగా ఉన్న ముదిరాజ్ జాతి రాజకీయ ప్రాతినిధ్యంలో విస్మరణకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉపముఖ్యమంత్రి, మంత్రులు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుగా ఉన్న ముదిరాజులు తెలంగాణ రాష్ట్రంలో ఒక ఎమ్మెల్యే ఒక ఎమ్మెల్సీకి మాత్రమే పరిమితం కావడం బాధాకరమన్నారు. తొమ్మిది డీసీసీబీ చైర్మన్‌లలో 32జిల్లా పరిషత్ చైర్మన్‌లలో ఒక్కటి కూడా ముదిరాజులకు లేకపోవడం శోచనీయం అన్నారు. ఇప్పటివరకు ప్రకటించిన 50నామినేటెడ్ పోస్టులలో చివరి నిముషంలో ఒక్కచైర్మన్ పోస్టు పిట్టల రవీందర్ ముదరాజ్ రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ దక్కటం ఆందోళనకు గురిచేస్తుందన్నారు. రాష్ట్రంలో ముదిరాజ్‌ల జనాభాకు సమానంగా ఉన్న ఎస్సీ సోదరులకు 18ఎమ్మెల్యేసీటుప్ల మూడు ఎంపీసీట్లు రిజర్వ్ కాబడ్డాయని, మాకంటే తక్కువ సంఖ్యలో ఉన్న గిరిజన సోదరులకు 9అసెంబ్లీ సీట్లు రెండు ఎంపీ సీట్లు రిజర్వు చేయబడ్డాయన్నారు. డాక్టర్ బీఆర్.అంబేద్కర్ దళిత గిరిజన సోదరులకు రిజర్వేషన్ ఇవ్వడాన్ని మేము స్వాగతిస్తున్నామని వారి అభ్యున్నతికి చాలా కార్యక్రమాలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే దళిత గిరిజన సోదరుల జనాభాతో సమానంగా ఉండి వారికంటే అత్యంత పేదరికంలో ఉన్న ముదిరాజులు ఉన్నారని పేర్కొన్నారు. ముదిరాజుల జనాభా అధికంగా ఉన్న ఉమ్మడి కరీంనగర్, మహబూబ్‌నగర్, ఉమ్మడి రంగారెడ్డి, మెదక్‌జిల్లాల నుంచి జిల్లాకు కనీసం రెండు అసెంబ్లీ సీట్లు ఇవ్వాలన్నారు. మిగిలిన ఉమ్మడి జిల్లాల నుంచి జిల్లాకు ఒక అసెంబ్లీ సీటు అత్యధిక జనాభా ఉన్న మహబూబ్‌నగర్, మెదక్ జహీరాబాద్ పార్లమెంట్ స్థానాలు ముదిరాజులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై సీఎం కేసీఆర్ వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు ముదిరాజ్‌లకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని గట్టయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జనగామ జిల్లా కార్యదర్శి భూర్ల శంకర్, రాష్ట్ర యువత కార్యదర్శి గోరంట్ల యాదగిరి, జనగామ జిల్లా యువజన కార్యవర్గ సభ్యులు పిట్టల అనిల్, రేగుల రాకేష్, ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు దారం నాగరాజ్, పిట్టల రమేష్, నీల శివలింగం,భూర్ల రాజశేఖర్, పిట్టల రాకేష్, శాగ సురేష్ పాల్గొన్నారు.



# మణిపూర్ ఘటన భారత్‌కు మానని గాయం

## -మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి

*జనగామ టౌన్, జూలై 23 ప్రభాతవార్త :*



మణిపూర్‌లో జరుగుతున్న ఘోర నేరాలకు, స్త్రీమూర్తుల నగ్నప్రదర్శనలకు జరుగుతున్న మారణ హోమానికి డబుల్ ఇంజన్ బీజేపీదే ప్రధాన బాధ్యత అని మాజీ ఎమ్మెల్యే సీపీఐ రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ సభ్యుడు సిహెచ్.రాజారెడ్డి అన్నారు. ఆదివారం జనగామ సీపీఐ గోపాల్‌రెడ్డి భవన్‌లో పార్టీ జల్లా సమితి సమావేశం ఆకుల శ్రీనివాస్ అధ్యక్షతన జరగగా రాజారెడ్డి మాట్లాడుతూ 77సంవత్సరాల భారత చరిత్రలో ఇంత ఘోరంగా ఎన్నడు కనీవినీ ఎరుగని రీతిలో ప్రపంచ దేశాల ముందు తలదించుకునేలా జరుగుతున్న ఘటనపై ఆరుమసాలు దాటినా ఇంతవరకు దేశప్రధాని నోరు మెదపక పోవడం చూస్తుంటే రాష్ట్రంలో బీజేపీ సీఎం కూడా చర్యలు తీసుకోకపోవడం బీజేపీ విధానం ఇదేనా అని దేశ ప్రజలంతా చర్చించుకుంటున్నారన్నారు. నిజనిర్ధారణ జరిగి వార్తా విషయాలు బయటకు వస్తే బీజేపీ తలదించుకుని క్షమాపణ చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, బీజేపీ కుట్టిలో యతనాలను డబుల్ ఇంజన్ ప్రభుత్వాల స్థితిగతులను పాలన విధానాలను ప్రజలు చాలా అర్థం చేసుకున్నారన్నారు. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని, ప్రధాని దేశప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. ఇప్పటికైనా వెంటనే మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఘటనలకు నిరసనగా సీపీఐ ఈనెల 25వ తేదీన అన్నిచోట్ల నిరసన ప్రదర్శన జరపాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ రాష్ట్రనాయకురాలు పాతూరు సుగుణమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి ఆదిసాయన్న, జిల్లానాయకులు మంగళంపల్లి జనార్ధన్, చల్లోజు మల్లేశం, బంటు పాండు, తోటరమేష్, గుంటి కుమారస్వామి, ఎం.విజయ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న జీపీ కార్మికుల నిరవధిక సమ్మె

*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 23 ప్రభాతవార్త :*



తమ సమస్యలు తీర్చాలంటూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికసంఘాల స్టేషన్‌ఘన్‌పూర్ మండల జేఏసీ ఆధ్వర్యంలో డివిజన్‌కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మె 18వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా ఆదివారం జీపీ కార్మికులు మూడుకోతుల ప్రదర్శనతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా జేఏసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు గూడూరు భాస్కర్ మాట్లాడుతూ జీపీ కార్మికులు మూడు నాలుగు రోజులు పారిశుధ్య పనులు చేయకపోతే గ్రామం మొత్తం దుర్వాసన కంపు లేచి గ్రామప్రజలు రోగాల బారిన పడతారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వారి న్యాయమైన డిమాండ్లను తీర్చాలని కోరారు. కనీస వేతనం 19వేలు అమలు చేయాలన్నారు. ప్రమాద బీమా 10లక్షలు ప్రకటిస్తూ తక్షణమే ప్రభుత్వం జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కలెక్టరేట్ల వద్ద పెద్దఎత్తున ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జీపీ కార్మికుల మండల జేఏసీ అధ్యక్షులు కందాలోజు రాజు, కార్యదర్శి రావుల జగన్నాథం, కొడెపాక శ్రీనివాస్, ఎండి.సలీం, రాంచందర్, కాసాని పెద్దులు, లాజర్, బోసు రాజేంద్రప్రసాద్, చంద్రమౌళి, కుంభం రాజు, వినయ్ పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందించిన నాగపురి కిరణ్‌కుమార్

*బచ్చన్నపేట, జూలై 23 ప్రభాతవార్త :*



మండలంలోని సాల్వాపూర్ గ్రామ నిరుపేద రజక కుటుంబానికి చెందిన నడిగొట్టు చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా రూ.5వేలు ఆర్థికసాయం అందచేసినట్లు బీఆర్ఎస్ రాష్ట్రనాయకులు నాగపురి కిరణ్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో ఆ కుటుంబానికి అన్ని విధా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ కీసర లక్ష్మీ బాగులు, ఎంపీటీసీ గూడెపు లలిత తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షులు కీసర పోచయ్య, మన్‌సాన్‌పల్లి సర్పంచ్ పంజాల శ్రీధర్, పీఏసీఎస్ డైరెక్టర్ వేముల లక్ష్మణ్, రైతుబంధు కోఆర్డినేటర్ బత్తిని భిక్షపతి, వార్డుసభ్యులు మిద్దెల శ్రీధర్, కిసర ఆంజనేయులు, శ్రీరాముల సంతోష్, నడిగొట్టు సతీష్, వల్లూరి సాయిలు, జహంగీర్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన మండలశ్రీరాములు

*బచ్చన్నపేట, జూలై 23 ప్రభాతవార్త :*



మండలంలోని పోచన్నపేట గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు గుర్రాల రవీందర్‌రెడ్డి సతీమణి గుర్రాల వనజ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న ఆప్కో మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్రనాయకులు మండల శ్రీరాములు ఆదివారం రవీందర్‌రెడ్డి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని శ్రీరాములు తెలిపారు. ఆయనతోపాటు మార్త వెంకటేశం, మామిడి మల్లయ్య, గ్రామస్తులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావులకు కృతజ్ఞతలు

*పాలకుర్తి, జూలై 23 ప్రభాతవార్త :*

తెలంగాణ గురుకుల హాస్టల్‌లో డైట్ చార్జీలు పెంచుతూ నిర్ణయం తీసుకున్న సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కేయూ జేఏసీ వైస్‌చైర్మన్, జనగామ జిల్ల టీఆర్ఎస్‌వి అధ్యక్షుడు డా.మేడారపు సుధాకర్ తెలిపారు. ఆదివారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ అన్నిరకాల గురుకులాలు సహా పలు శాఖలకు అనుబంధంగా నడుస్తున్న గురుకుల హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంకోసం సీఎం కేసీఆర్ మానవతా ధృక్పథంతో నిర్ణయం తీసుకున్నారని ఆయన అన్నారు. హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులకు మరింత నాణ్యమైన భోజనం వసతులను అందించేందుకు ప్రస్తుతం అందిస్తున్న డైట్ చార్జీలను పెంచుతూ నిర్ణయం తీసుకోవడం హర్షించదగిన విషయం అన్నారు. విద్యార్థులకు మరింత పౌష్టికాహారం అందించేందుకు సీఎం కేసీఆర్ హాస్టళ్లలో డైట్ చార్జీలను పెంచారని అన్నారు.

## వాలి మృతికి నివాళులు అర్పించిన మంత్రి సత్యవతిరాథోడ్

*కురవి, జూలై23, ప్రభాతవార్త*

కురవి మండలంలోని పెద్దతండాలో రాష్ట్ర స్త్రీశిసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ తన బంధువు గుగులోతు వాలి ఆదివారం మరణించగా విషయం తెలుసుకొని పెద్దతండాకు చెరుకొని వాలి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భావోద్వేగానికి గురైన మంత్రి కంటతడి పెట్టారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించినట్లు తెలిపారు. ఆమె వెంట జిల్లా పరిషత్ చైర్మన్ ఆంగోతు బిందు, బయ్యారం పిఏసిఎస్ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, నాయకులు గుగులోతు శ్రీరాంనాయక్, మన్న్య, ఆంగోతు శ్రీకాంత్‌నాయక్, జగదీష్, సుందర్ తదితరులు ఉన్నారు.

# పాలకుర్తి వార్త

## బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

*పాలకుర్తి, జూలై 23 ప్రభాతవార్త :*



బాధిత కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకుంటామని బీజేపీ రాష్ట్ర నాయకుడు రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని చెన్నూరు గ్రామానికిచెందిన అంజయ్య ఇటీవల మరణించడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని ఆయన చెప్పారు. బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, దాసరి విజయ్, ప్రతాప్, రాజు, నరసింహచారి, రాజు పాల్గొన్నారు.

## చుక్కారామయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాథ పిల్లలకు చేయూత

*పాలకుర్తి, జూలై 23 ప్రభాతవార్త :*



మండలంలోని కోతుల బాధ గ్రామంలో చుక్కారామయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాథ పిల్లలకు చేయూత అందించారు. ఆదివారం గ్రామంలోని శేషుకుమారన్‌కు ఇద్దరు కుమార్తెలు సమన్విత, సన్నిక ఇటీవల బోను క్యాన్సర్‌తో తండ్రి చనిపోవడంతో తల్లి వేరే పెళ్లిచేసుకోవడంతో ఇద్దరు పిల్లలు అనాథలు అయ్యారని చుక్కారామయ్య ఫౌండేషన్ అధ్యక్షుడు మాచర్ల పుల్లయ్య తెలిపారు. ఫౌండేషన్ తరుపున పిల్లలకు రూ.5వేల ఆర్థికసాయం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాములు, విష్ణు, నర్సయ్య, ప్రేమకుమార్, అనిల్ పాల్గొన్నారు.

## కడియం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం

*జఫర్‌గడ్, జూలై 23 ప్రభాతవార్త :*

మండలంలోని కూనూరు గ్రామానికిచెందిన ఇల్లందల బీమయ్య కుమారుడు ఇల్లందల వంశీ మెడిసిన్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు. ఆర్థికపరమైన ఇబ్బందుల వలన కాలేజీ ఫీజులు కట్టలేని పరిస్థితులు ఉండడంతో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి దృష్టికి తీసుకవెళ్లడంతో వెంటనే సానుకూలంగా స్పందించి ఫీజుకోసం కడియం ఫౌండేషన్ ద్వారా రూ.50వేలు కడియం క్యావ కడియం దివ్యచేతుల మీదుగా అందించడం జరిగింది. అర్థాంతరంగా ఆగిపోతుందన్న చదువు కడియం ఫౌండేషన్ వారి ఆర్థికసాయంతో ముందుకు వెళ్లుతుందని దీంతో వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండలనాయకుడు గాదెపాక అయోధ్య, కటం మల్లారెడ్డి, గడ్డం ధనుంజయ, ఇల్లందుల బీమయ్య, కడియం యువసేన నాయకుడు కలకోట్ల రాజు, చౌదర్‌పల్లి కుమార్, యాట ప్రభాకర్ పాల్గొన్నారు.



# జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఘనంగా బిఎంఎస్ ఆవిర్భావ వేడుకలు

*కోల్‌బెల్ట్, జూలై 23, ప్రభాతవార్త*



భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) 68వ ఆవిర్భావ వేడుకలు భూపాలపల్లి బ్రాంచీ కమిటీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జండాను కార్యాలయం ఆవరణలో బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇటీవల పదవి విరమణ చేసిన సీనియర్ నాయకులు రంగనాయకుల జనార్ధన్‌ను శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లం శ్రీనివాస్, కే భాస్కర్, అన్నం శ్రీనివాస్, విసుజేందర్, సాంబయ్యగౌడ్, రఘుపతిరెడ్డి, పాండ్రాల మల్లేష్, జనార్ధన్, బత్తుల స్వామి, రేణుకుంట్ల మల్లేష్, కడారి శంకర్, ఎండి యూసుఫ్, సదానందం, దామోదర్, మదుకర్ తదితరులు పాల్గోన్నారు.

## దోషులను కఠినంగా శిక్షించాలి

*గార్ల, జులై23 ప్రభాతవార్త:*

మణిపూర్ రాష్ట్రంలో గిరిజన మహిళలను అర్ధనగ్నంగా వీధుల్లో ఊరేగించి సామూహిక అత్యాచారం చేసిన అడవి మానవమృగాలను కఠినంగా శిక్షించాలని తెలంగాణ జనసమితి రాష్ట్రనాయకులు గిన్నారపు మురళి తారకరామారావు డిమాండ్ చేశారు. మహిళలు, గిరిజన, దళిత ప్రజలపై దాఘులు చేసేవారిపై ఉదాసీన వైఖరి అవలంభించడం దేశసార్వభౌమ అధికారానికి ప్రమాదకరమన్నారు. సంఘవిద్రోహులను, అసాంఘికశక్తులు పట్ల కఠినంగా వ్యవహరించి వెంటనే శిక్షించాలని కేంద్రప్రభుత్వాన్ని కోరారు. ఈసంఘటనకు నైతికబాధ్యత వహించి రాష్ట్రముఖ్యమంత్రి, హోంశాఖమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జాప్యంచేయక వెంటనే నిందితులను కఠినంగా శిక్షించి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

**పిడిఎస్‌యు ఆద్వర్యంలో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం:**

మహిళలపై అత్యాచారం ఘటన జరిగి 2నెలలు గడుస్తున్నా ప్రపంచానికి తెలియకుండా అక్కడి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం దుర్మార్గమైన చర్యని పిడిఎస్‌యు మండల కార్యదర్శి మునగాల మహేష్ అన్నారు. మద్దివంచ గ్రామంలో పార్టి ఆద్వర్యంలో కేంద్రప్రభుత్వ దష్టిబొమ్మను దగ్ధం చేసి మాట్లాడుతు అడవిప్రాంతాలలో నివసించే ఆదివాసి గిరిజన తెగజాతుల మద్య విద్వేషపూరిత ఘర్షణలను పెంచిపోషిస్తుండటంతో ఘర్షణ వాతావరణంలో వందలాది మంది ప్రాణాలు పోతున్నా, మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నా రక్షించడంలో అధికార పాలనయంత్రాంగం విఫలమవుతుందని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బిచ్చు, సతీష్, నాగరాజు, ఆకాష్, వినూష, శ్రీధర్, తదితరులున్నారు.

## రక్తదానం మరొకరికి ప్రాణదానం

*భూపాలపల్లి రూరల్, జూలై 23, ప్రభాతవార్త*



రక్తదానం మరొకరికి ప్రాణదానమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం బుర్ర స్వామి ఫౌండేషన్ చైర్మన్ బుర్ర అశోక్ గౌడ్ ఆద్వర్యంలో సూర్య ఆసుపత్రిలో రక్తదాన శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రక్తదానం చేయటం మరొకరి ప్రాణంను కాపాడటమే అని, అనుకోకుండా జరిగే ప్రమాద బాదితులకు అత్యవసర పరిస్థితుల్లో కాపాడటం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర నాయకులు బుర్ర కుమారస్వామిగౌడ్, బుర్ర రాజుగౌడ్, కోల రాజమల్లుగౌడ్, పోడేటి బిక్షపతిగౌడ్, బుర్ర వినోద్‌గౌడ్, బుర్ర రజనీకాంత్‌గౌడ్ పాల్గోన్నారు.

# అలరించిన ఆత్మీయ సమ్మేళనం

*భూపాలపల్లి రూరల్, జూలై 23, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని సుభాస్‌కాలనీ ఆదర్శ పద్మశాలీ సంఘం ఆద్వర్యంలో ఆదివారం నిర్వహించిన పద్మశాలీ ఆత్మీయ సమ్మేళనం అలరించింది. సంఘం ఏర్పాటై 15 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణంలోని సింగరేణి కమ్యూనిటి హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించగా పద్మశాలీ కుటుంబాలకు చెందిన వారు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా సుభాస్ కాలనీ ఆదర్శ పద్మశాలీ సంఘం అద్యక్షుడు దుబాసి రాజయ్య అద్యక్షతన జరుగగా భక్త మార్కండెయ చిత్ర పటానికి పూలమాల సమర్పించిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా హాజరైన పలువురు పద్మశాలీ సంఘం నాయకులు మాట్లాడుతూ సంఘం బలోపేతంకు సహకరించాలని, సభ్యులందరూ కలసి కట్టుగా ఉండాలని సూచించారు. సంఘంలో ప్రాధమిక సభ్యులకు శాలువా కప్పి మార్కండెయ చిత్ర పటంను బహుకరించారు. ఈ కార్యక్రమంకు కోశాధికారి కూచన కిషన్ ప్రసాద్, కుసుమ క్రిష్ణమోహన్ సమన్వయ కర్తగా వ్యవహరించగా సంఘం గౌరవ అద్యక్షులు కొండ శ్రీనివాస్, ఉపాద్యక్షులు గోరంట్ల విక్రమ్‌సేన, చీకటి తిరుపతి, గుండేటి రమేష్, తాళ్ల రంజిత్, సలహాదారులు గోనే భాస్కర్, ఎలగొండ రాజేంద్రప్రసాద్, ఈగ రవికిరణ్, భీమనాదుని సత్యనారాయణ, పలువురు సంఘ సభ్యులు కుటుంబాలతో హాజరై సామూహిక భోజనాలు చేశారు.

## ఫోటో, వీడియో జర్నలిస్టులకు కంప్యూటర్ బహూకరణ

*ప్రభాతవార్త- హన్మకొండ:*

ఫోటో, వీడియో జర్నలిస్టులకు కంప్యూటర్ బహుకరణ కార్యక్రమం గ్రేటర్ ప్రెస్ క్లబ్‌లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు మాట్లాడుతూ ఫోటో, వీడియో జర్నలిటస్లులు తమ వృత్తి నిర్వహణలో భాగంగా నిత్యం, ఉరుకులు, పరుగులతో పని చేస్తున్నారు. వారి కోసం ప్రెస్‌క్లబ్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అడిగిన వెంటన్న స్పందించి కంప్యూటర్‌ను బహూకరించిన ఎన్ఆర్ఐ తారా బండిరెడ్డి, వంశీరెడ్డికి సహకరించిన తులసి పవార్‌కు వేముల నాగరాజు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, అల్లం రాజేష్‌వర్మ, సహాయ కార్యదర్శులు పొడిశెట్టి విష్ణువర్ధన్, సంపెట సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్, ఈసీ మెంబర్లు నయిం, వేణుగోపాల్, ఫోటో వీడియో జర్నలిస్టుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు సంపెట వెంకటేశ్వర్లు, గొట్టె వెంకన్న పాల్గొన్నారు.



## తలసేమియా వ్యాధిగ్రస్తుల సహాయార్థం రక్తదానం శిబిరం

*ప్రభాతవార్త- హన్మకొండ:*



తలసేమియా వ్యాధితో బాదపడుతున్న వారి సహాయార్థం హన్మకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్ సమావేశ మందిరంలో అమెరికాలో స్థిరపడిన వరంగల్ వాస్తవ్యులు వంశీ బండిరెడ్డి కూతురు తారా బండిరెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా తారాబండి రెడ్డి మాట్లాడుతూ తన మిత్రురాలు తల సేమియా వ్యాధితో బాదపడుతూ రక్తతం అవసరం ఉన్నప్పుడు పడుతున్న ఇబ్బందులను గ్రహించిన తనను తలసేమియా వ్యాదిగ్రస్తుల కోసం రక్తం సేకరించి వారికి అందించాలనే ఉద్దేశంతో అమెరికా నుండి హన్మకొండకు వచ్చి పవర్ సహాయంతో రక్తదాన శిబిరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ నుండి పొట్టపల్లి శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో భాగంగా తలసేమియా బాధితుల సహాయార్థం రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. పూల్లూరి వేణుగోపాల్, పెద్ది వెంకటనారాయణగౌడ్, పాపిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# హైలెవల్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

*గార్ల, జులై23 ప్రభాతవార్త:*



మాయమాటలతో కాలయాపన చేయకుండా తక్షణమే పాఖాలయేటిపై హైలెవల్ వంతేన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్‌పార్టి వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, నాయకులు గుండా వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ్రిడ్జినిర్మాణం చేపట్టాలని కాంగ్రేస్ పార్టి మండలకమిటి ఆద్వర్యంలో చెక్‌డ్యాంపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు మన తెలంగాణచ రాష్ట్రంలో మననిధులు మన సమస్యలు మనమే పరిష్కరించుకోవడం ఇది ప్రజాపరిపాలన అని మాయమాలు చెప్పిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలగోడు పట్టడం లేదా అన్ని ప్రశ్నించారు. 9సంవత్సరాల కాలం నుండి నిర్మాణం చేపడుతామని ప్రతియేటా మాయమాటలతో కాలంవెల్లబుచ్చుతుందన్నారు. ప్రతియేటా వానాకాలంలో చెక్‌డ్యాం మీదుగా వరదనీరు ప్రవహించడంతో రాంపురం, మద్దివంచ పంచాయితీల గ్రామాలు మండలకేంద్రానికి సరియైన రహదారి మార్గం లేక అనేక అవస్థలను ఎదుర్కోంటున్నారని, అత్యవసర పరిస్థితుల్లో గ్రామస్తుల అవస్థలు మరిచెప్పనక్కలేదని ఆవేధన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో అభివృద్ధి చేశానని ఎమ్మెల్యే హరిప్రియనాయక్ గొప్పలు చెప్పుకుంటున్నారు, ఇదేనా అభివృద్ధి ఎక్కడ జరిగింది అభివృద్ధి మండలంలో ప్రధాన సమస్యగా యేండ్ల తరబడి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు ధీనావస్థలు పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. నిర్మాణానికి నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టని యెడలా దశలవారిగా పార్టి ఆద్వర్యంలో ఆందోళనలు చేపడుతామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు శంషాద్‌బేగం, ఎంపిటిసి2 పసుపులేటి సుజాత రామారావు, బాపనపల్లి సుందర్, పోలంపల్లి భిక్షపతి, దీకొండరాము, గుగులోత్ హరి, ఎర్రగడ్డ శ్రీనివాస్, జగదీష్, ఎల్లంకి సాయికుమార్, గోసు నగేష్, పిల్లలమర్రి వీరస్వామి, తదితరులున్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



మహబూబాబాద్ న్యూస్‌సెంటర్, ప్రభాతవార్త

మున్సిపాలిటి పరిధిలోని కురవి రోడ్‌లో ఉన్న బంకెట్‌హాల్‌లో శ్రీరామకృష్ణ విద్యాలయానికి చెందిన 1993-94విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని కష్టసుఖాలను తెలుసుకొని ఆనందపర్వంలో మునిగితేలారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ గుండోజు దేవేందర్ పాల్గొని మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు విలువలతో కూడిన జీవితాన్ని గడుపాలన్నారు. తమ పాఠశాలలో చదివిన ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను ఆదిరోహించారని అన్నారు. ఆనాటి మా విద్యార్థులు వివిధ రంగాలలో స్థిరపడి ఉన్నత స్థాయిలో ఉన్నారని గర్వంగా చెప్పారు. అంతేకాకుండా విదేశాలలో కూడా స్థిరపడిన విద్యార్థులు ఉన్నారన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల్లో మంచిస్థాయిలో ఉండడం మాకు ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఆనాటి చిరుజ్ఞాపకాలు మరోసారి నెమరువేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మా విద్యార్థుల పిల్లలు కూడా డాక్టర్లు, ఇంజనీర్లు, ఇతర రంగాలలో మంచిస్థానంలో ఉన్నందుకు గర్వపడుతున్నామన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు మళ్లీమళ్లీ చేయాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం పూర్వ విద్యార్థి ముస్తాఫా మాట్లాడుతూ.. ఆనాటి ఉపాధ్యాయులు మాకు విలువలతో కూడిన విద్యను అందించడం వల్లనే మేము ఇంతటిస్థాయికి వచ్చామని అన్నారు. ఆనాడు మమ్ములను బెత్తంతో కొట్టి చదువు చెప్పడం వల్లనే క్రమశిక్షణతో మేము ఎదిగామన్నారు. ఇంతటిస్థాయికి ఎదగడానికి కారణమైన ఆనాటి ఉపాధ్యాయులకు పాదాభి వందనాలు తెలియజేస్తున్నామన్నారు. ఆనాడు గురువులంటే మేమంతా దైవంగా భావించేవారమని అన్నారు. అనంతరం విద్యార్థులు హెచ్.ఎం మహేందర్, ఉపాధ్యాయులు రాజేశ్వర్, కృష్ణమాచారి, సుధాకరాచారి, కనకయ్య,సతీష్, పద్మలను ఘనంగా సత్కరించారు మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుబాని, చరణ్, శ్రీనివాస్, ఉమారాణి, ముస్తాఫా, అనుపమ తదితరులు పాల్గొన్నారు.

-----

## అరకు టూర్‌కు వెళ్లివచ్చిన దైద వెంకన్న





మహబూబాబాద్, జూలై23, ప్రభాతవార్త

తెలంగాణ జీవవైవిద్య మండలి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలో అరకుతో పాటు వివిధ ప్రాంతాలలో పర్యటించడానికి మహబూబాబాద్ పట్టణానికి చెందిన హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న ఇటీవల వెళ్లివచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ జిల్లాల నుండి జీవవైవిద్య కమిటీ సభ్యులు 17మందితో కాకినాడపోర్ట్, అడ్డతీగల, ఏలేశ్వరం, పాడేరు, కీళ్లగూడెం తదితర ప్రాంతాలలో సందర్శించి ఆయుర్వేద మొక్కలను పరిశీలించి వాటి నుండి ఔషదాలను ఎలా తయారుచేయాలని శిక్షణ ఇచ్చారన్నారు. అడ్డతీగల పట్టనంలో ఆయుర్వేద వైద్యశాల భవనాన్ని ఆదివాసుల వైద్యం కోసం జపాన్‌కు చెందిన మసాహిరో ఒక్వా కట్టించేనట్లు తెలిపారు. ఏలేశ్వరంలో తక్కువ ఎత్తు ఉన్న గోవుల గురించి వివరించారన్నారు. పాడేరులో వనమూలికల వైద్యవిధానం గురించి, కీళ్లగూడెంలో చిరుధాన్యాల వంటలు ఎలా పండిస్తారో తెలిపారని అన్నారు. పాలేకర్ ప్రకృతి విధానం ద్వారా మాత్రమే అధిక దిగుబడి సులువవుతుందని రైతంగాన్ని చైతన్యం చేయడం తమ ప్రధాన లక్ష్యమన్నారు. చిరుధాన్యాల వంటలు రాగులు, కొర్రలు, పచ్చపెసర నాలుగు రకాల కందులు, మినుములు, సన్నధాన్యం తదితర 205రకాల పంటలు పండించి రైతులే స్వయంగా సంతలో వినియోగదారులకు విక్రయిస్తారన్నారు. అరకు మ్యూజియంలో ఆదివాసి జీవనశైలి ఉట్టిపడేలా ఆకృతులు సందర్శకులను కనువిందు చేస్తాయని అన్నారు. ఈ పర్యటనలో ఆంధ్రప్రదేశ్ బయోడైవర్సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ వరలక్ష్మి, గోపి, గుగ్గిలపు బుల్లెయ్య, కృష్ణమరాజు కమిటీ సభ్యులు తదితరులు ఉన్నట్లు తెలిపారు.

-----

## కొత్త మెనూకు బడ్జెట్ ఇచ్చేదాకా పాత మెనూనె కొనసాగిస్తాం



మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త

కొత్తమెనూకు బడ్జెటన ఇచ్చేదాకా పాత మెనూతోనే మధ్యాహ్న భోజనాన్ని నిర్వహిస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. ఆదివారం మధ్యాహ్న భోజన పథకం యూనియన్ జిల్లా అధ్యక్షుడు వేముల రుజన్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పెరిగిన ధరలతో మధ్యాహ్న భోజన కార్మికులు ఆర్థికంగా అవస్థలు పడుతుంటే ప్రభుత్వం కొత్తమెనూతోనే వండాలని ఒత్తిడితేవడం బాధాకరం అన్నారు. దశలవారిగా పోరాటాలు నిర్వహించిన ఫలితంగా అసెంబ్లీలో వేతనాలు పెంచారని, వాటి అమలు కోసం జూలై 1011,12తేదీల్లో నిర్వహించిన టోకెన్‌సమ్మె ఫలితంగా పెంచిన వేతనాలు అమలు చేస్తామని విద్యాశాఖ మంత్రి ప్రకటించారని, అసెంబ్లీలో ప్రకటించిన నాటి నుండి పెంచిన వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోడిగుడ్లకు అదనపు బడ్జెట్ కేటాయించాలని లేనిపక్షంలో ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. కార్మికులకు ఇచ్చే అరకొర వేతనాలు ప్రతినెల మొదటివారంలోనే చెల్లించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు తక్షణమే చెల్లించాలన్నారు. ఈ సమస్యలపై ఎంఈవో, డిఈవోలకు వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఆర్.ధనలక్ష్మి, నాయకులు సుజాత, మమత, యాకమ్మ, ఉపేంద్ర, సరోజ, శైలజ, అరుణ, మైబు, లలిత తదితరులు పాల్గొన్నారు.

## రెడ్యాకు ప్రజలే బుద్ధిచెబుతారు

కురవి, జూలై23, ప్రభాతవార్త

డోర్నకల్ నియోజకవర్గంలో ఇష్టారీతిలో పరిపాలన సాగిస్తూ ఇసుక దోపిడి చేస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధిచెబుతారని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. ఆదివారం ఒ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పాలనలో విద్యార్థిలోకం పిజిలు, పిహెచ్‌డిలు చేసి ఉద్యోగాలు రాక అవస్థలు పడుతున్నారని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక, పండించిన పంటను విక్రయిస్తుంటే మీ సొంత మిల్లులో తరుగు పేరుతో రైతులను మోసం చేసింది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. రెడ్యానాయక్‌ను ఎమ్మెల్యేగా, కూతురును ఎంపిగా గెలిపిస్తే ప్రజలకు సంక్షేమ పథకాలు అందించకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్పా బిఆర్ఎస్‌లోకి పోయాక చేసిన అభివృద్ధిని చూపిస్తారా అని సవాల్ విసిరారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



## దివ్యాంగుల పెన్షన్‌పెంపుపై ఎమ్మెల్యే హర్షం




మహబూబాబాద్, జూలై23, ప్రభాతవార్త

దివ్యాంగులకు రూ.వెయ్యి పెన్షన్ పెంచి రూ.4016అమలు పరుస్తూ జీవో జారీ చేయడం పట్ల ఎమ్మెల్యే శంకర్‌నాయక్ హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో దివ్యాంగులతో కలిసి సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తొమ్మిదేళ్ల పరిపాలనలో కనీవిని ఎరుగని రీతిలో సబ్బండవర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తూ దేశానికే తెలంగాణను రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దిన మహనీయుడు సిఎం కేసీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, గోగుల రాజు, మార్నేని రఘు, డౌలాగర్ శంకర్, కర్పూరపు గోపి, ఖలీల్, శివ, రంగ్యా, రాజ్‌కుమార్ బిఆరెస్ నాయకులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## స్టడి లైట్‌ను తయారుచేసిన హర్షిత్

మహబూబాబాద్, జూలై23, ప్రభాతవార్త



హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న కుమారుడు హర్షిత్ చిన్నతనం నుండి ఏది చూసినా దానిని తయారుచేయాలనే పట్టుదలతో వెంటనే తయారుచేసేవాడు ఇందులో భాగంగా 6వ తరగతి చదువుతున్న చిన్నారి హర్షిత్ చదువుకోవడానికి వీలుగా ఉండేలా స్టడీలైట్‌ను తయారుచేసి అబ్బురపరిచాడు. చిన్నతనంలోనే తండ్రి దైద వెంకన్నకు తోడుగా ఉంటూ ఇంటికి వచ్చిన వారికి 10వేల మొక్కలను అందజేసినందుకు చైల్డ్‌లైన్ వారు అవార్డును కూడా అందజేశారు. ఈ స్టడీలైట్ తయారికి ఒక బాక్స్, రెండు సెల్స్, సన్నని రాడ్డును ఉపయోగించాడు. హర్షిత్ ఉన్నత చదువులు చదివి మరెన్నో అద్భుతాలు సృష్టించి తల్లిదండ్రులకు, తెలుగుగడ్డకు, మహబూబాబాద్ జిల్లాకు పేరుప్రఖ్యాతులు తీసుకరవాలని ప్రజలు కోరుతున్నారు.

## తండాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



కురవి, జూలై23, ప్రభాతవార్త

తండాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అని కురవి జెడ్పీటిసి బండి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఐటిడిఏ శాఖ ఆధ్వర్యంలో రూ.5లక్షలతో మంజూరైన సిసిరోడ్డు పనులను సర్పంచ్ జంగిలి హరిప్రసాద్ ఆధ్వర్యంలో గేటుతండాలో ప్రారంభించారుడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిపాలన సౌలభ్యం కోసం తండాలను గ్రామపంచాయతీలుగా చేసి తండాలకు నిధులు వెచ్చించి వాటిని అభివృద్ధిపథంలో నడిపిస్తున్న ఘనత సిఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాంబాబు, భవాని, ఉపేందర్,జాఫర్‌ఖాన్, రాజు, భవ్‌సింగ్, బారాస నాయకులు అనిల్‌రెడ్డి, వెంకన్న, జితెందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మల్లేష్, ఉపేందర్, రామన్న, వెంకట్‌చారి, సురేష్, నాగన్న, లాలు, చందు, దేవులు, వీరభద్రం, నర్సింహ, చంద్రు, యూత్ సభ్యులు లక్ష్మణ్, విజయ్, వెంకటేష్, సురేష్, సందీప్, పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ సామాజిక ఆరోగ్య కేంద్రం సేవలు భేష్




*పాల్వంచ, జూలై 23 - ప్రభాతవార్త:* పాల్వంచ సామాజిక ఆరోగ్య కేంద్రం సేవలు భేష్... కార్పోరేట్ హాస్పిటల్‌కి ధీటుగా డాక్టర్ నూకల సింధు వైల్య సేవలు అందిస్తున్నారు. సోంపల్లి గ్రామస్తులు గత ఒక నెల నుంచి డెంగూనయ జ్వరంతో కొట్టుమిట్టుతున్న నేపద్యంలో మీకు ఎలాంటి భయం లేదు నేనున్నా అంటూ భరోసా కల్పిస్తున్నారు. ఎంతమంది నైనా చేర్చుకోండి... పడకలు లేవు... అని చెప్పొద్దంటూ సూపరింటెండెంట్ ఆజ్ఞకు అనుగుణంగా 15 నుంచి 20 మంది సోంపల్లి గ్రామస్తులు డెంగ్యూతో ఆస్పత్రిలో చేరారు. వంద శాతం చికిత్స నర్సుల సేవలు భేష్ అంటూ ట్రీట్‌మెంట్ పొందిన గ్రామస్తులు చెప్తున్నారు... వివరాలిలా ఉన్నాయి... పెంకే అనసూర్య సోంపల్లి గ్రామస్తులు. డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లగా కారోనపరేట్ ఆస్పత్రికి ధీటుగా డాక్టర్ నూకల సింధు వైద్య సేవలు అందించి పేద ప్రజల పక్షంగా నేనున్నా మనో ధైర్యం నింపుతు మంచి సేవలు అందించి మూడు రోజుల్లో పూర్తిగా క్యూర్ చేసి ఫీవర్‌కి కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని అందించారు. నస్పూరి రాకేష్, బింగి శివరాం, బోరెం సంపత్, పెంకె ప్రేమలత, పెంకే వెంకటేశ్వర్లు, బత్తుల సాయి సందీప్, నస్పూరి వెంకట్రావ్, సుజాత, పొందు లక్ష్మీ, పెంకె ఈశ్వరమ్మ, బింగి వెంకటేశ్వర్లు, బోరెం జయలు డెంగ్యూతో బాధపడుతూ ట్రీట్‌మెంట్ తీసుకున్నారు.

# తొర్రూరు వార్త

## బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం

*నెల్లికుదురు, జూలై23, ప్రభాతవార్త*



గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధే తప్పా బిఆర్ఎస్ పాలనలో ఒరిగిందేమి లేదని మాజీ కేంద్రమంత్రి పొరిక బలరాంనాయక్ అన్నారు. గత ఐదు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు రోడ్లపై ఉన్న గుంతల్లో నీరు నిలుస్తుండడంతో ఆదివారం మాజీమంత్రి రోడ్డుపై నాటు వేసి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొద్దిపాటి వార్షాలకే రోడ్ల పరిస్థితి అధ్వన్నంగా తయారైందని దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నాడు కేంద్రమంత్రిగా పనిచేసినప్పుడు వేయించిన రోడ్లే తప్పా తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనలో అభివృద్ధి జరుగలేదని దీనికి ఈ గుంతలే నిదర్శనమన్నారు. గుంతలు లేకుండా చేస్తామన్న సిఎం మాటలు నీటిబుడగలయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని పెర్కొన్నారు. బిఆర్ఎస్ పాలనకు రోజులు దగ్గరపడ్డాయని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. డిసిసి ఉపాధ్యక్షుడు ఎదళ్ల యాదవరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్, మాజి జెడ్పిటిసి హెచ్.వెంకటేశ్వర్లు, తూళ్ళ ప్రణయ్, మౌనేందర్, పూర్ణచందర్, మౌలానా, కిషన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటనలపై ప్రధాని మోడీ స్పందించాలి

*చండ్రుగొండ, జూలై 23 - ప్రభాతవార్త:*




మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న దాడులపై ప్రధాని నరేంద్రమోడీ స్పందించాలని సీపీఎం చంద్రుగొండ మండల కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. మండల కమిటీ ఆధ్వర్యంలో మణిపూర్ ఘటనపై నిరసన వ్యక్తం చేశారు. పార్టీ మండల కమిటీ సభ్యులు పెద్దని వేణు మాట్లాడుతూ... భారతదేశంలో ఈశాన్య భారతంలో ఉన్న మణిపూర్ సుందరమైన ప్రాంతాలు మత కల్లోల రూపంలో హింసకు తావివ్వడం వల్ల దేశంలోకి పెట్టుబడులు రాక అంతర్జాతీయంగా దేశం వెనుకకు పోయే అవకాశం ఉందని అన్నారు. దేశానికి సేవ చేసిన సైనికుల భార్యను వివస్త్ర చేసి నడిరోడ్డుపై ఊరేగించడం దారుణమని, ఇది దేశానికి సిగ్గు చేటని అన్నారు. అనంతరం మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామడుగు వెంకటాచారీ, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, రాయి రాజా, పెట్రో వీరభద్రం, జైతూనే బేగం, బత్తుల నాగేశ్వరరావు, అబ్దుల్ రెహమాన్, అప్పారి నాగేశ్వరరావు, తలారి పవన్‌కల్యాణ్, నందునూరి వినోద్, కొండ వంశీ, రాజు, నరేందర్, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటనలకు నిరసనగా ర్యాలీ

*జూలూరుపాడు, జూలై 23 - ప్రభాతవార్త:*

మణిపూర్‌లో జరుగుతున్న హింసాత్మక ఘటనలు, మహిళలపై జరిగిన దాడికి నిరసనగా ఆదివారం మండల కేంద్రమైన జూలూరుపాడులో పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్రధాన రహదారి మీదుగా కొనసాగిన ర్యాలీ గుండెపుడి క్రాస్‌రోడ్ చేరుకొని కూడలిలో మానవహారం నిర్వహించారు. మణిపూర్ అరాచకాలను దేవుడు ఆపాలని, మణిపూర్‌లో క్రైస్తవ మహిళలకు భద్రత కల్పించాలని, మణిపూర్‌లో దేవుని సమాధానం దిగి రావాలని అనే నినాదాతో ప్లకార్డులు పట్టుకొని ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం చైర్మన్ లీల వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూధన్‌రావు, ధరావత్ రాంబాబు, ప్రజాపంథ మండల నాయకులు ధర్మ గోపాలరావు, మండలంలోని పాస్టర్లు నతానియేల్, మహేష్, విక్టర్, సంఘస్తులు పాల్గొన్నారు.



## బాధ్యతలు చేపట్టిన ట్రాఫిక్ ఎస్సై నరేష్

*కొత్తగూడెం క్రైం, జూలై 23 - ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సైగా నరేష్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. పాల్వంచ టౌన్ ఎస్సైగా పనిచేస్తున్న ఆయనను కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సైగా బదిలీ చేయడంతో ఆయన ఈ మేరకు బాధ్యతలు స్వీకరించారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు

*పాల్వంచ, జూలై 23 - ప్రభాతవార్త:*



పాల్వంచలోని పెద్దమ్మతల్లి అమ్మవారిని ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆదివారం కావడంతో జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణం అంతా సందడిగా మారింది. అన్నప్రాశనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరెలు, కనుములు తదితర మొక్కలను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసైఆదాలు స్వీకరించారు. ఆలయ ఈవో రజనీకుమారి, ధర్మకర్తల మండలి సభ్యులు ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, సందుపట్ల శ్రీనివాస్‌రెడ్డి, కిలారు నాగమల్లేశ్వరరావు, చింతా నాగరాజు, గంధం వెంగళరావు, భక్తులకు అవసర ఏర్పాట్లు చేశారు.

## అమ్మవారిని దర్శించుకున్న భట్టివిక్రమార్క సతీమణి నందిని

*పాల్వంచ, జూలై 23 - ప్రభాతవార్త:*



పాల్వంచ మండలంలోని కనకదుర్గ దేవస్థానంలో ఉన్న పెద్దమ్మతల్లి అమ్మవారిని సీఎల్‌పీ నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వీరికి పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్ర ప్రసాదాన్ని అందజేశారు.

## విద్యుత్ షాక్‌తో సెక్యూరిటీ గార్డు మృతి

*పాల్వంచ క్రైం, జూలై 23 - ప్రభాతవార్త:*

పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్న వీసారపు రవిబాబు (54) మృతి చెందాడు. పోలీస్ విచారణలో భాగంగా రవిబాబు పక్కన ఉన్న మోటార్ స్విచ్ వేయడానికి వెళ్లే క్రమంలో ఫీడ్స్ వచ్చి కాలుజారి పక్కన ఉనన బురద గుంటలో పడ్డాడు. తోటి సెక్యూరిటీ గమనించి యాజమాన్యానికి, తన కొడుకు అరుణ్‌కు తెలియజేశారు. తన కుమారుడు వెంటనే తన మిత్రులతో ఘటన స్థలాన్ని చేరుకొని పట్టణ ప్రభుత్వ ఆస్పత్రులకు తీసుకొని రాగా అప్పటికే రవిబాబు చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య, ఒక కుమారుడు ఉన్నట్లు తెలిపారు.

## ఇల్లెందు ఏరియా జీఎంను కలిసిన రజాక్

*కొత్తగూడెం, జూలై 23 - ప్రభాతవార్త:*

సింగరేణి ఇల్లెందు ఏరియా నూతన జీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టిన జాన్ ఆనంద్‌ను టీబీజీకేఎస్ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఘనంగా సన్మానించారు. కార్మికుల సమస్యలపై చరినచంచారు. జాన్ ఆనంద్ కొత్తగూడెం ఏరియాలోని వీకే 7 మైన్‌లో చేసిన రోజులను, అక్కడి కార్మికుల, అధికారుల గురించి గత అనుబంధాన్ని రజాక్‌తో గురునత చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు శ్రీరంగనాథ్, డీవైజీఎం పర్సనల్ మోహన్‌రావు, ఎస్టేట్ ఆఫీసర్ మహేష్, సదానందం, గోపి కుమార్ స్వామి, విప్లవ్‌రెడ్డి, రవి నాయక్, ఈర్యా, విజయ్, మధు, అజ్జుపాషా పాల్గొన్నారు.



# రెండు గ్రామాల్లో పోలీసుల కార్డన్ సెర్చ్





## పలు వాహనాలు, మద్యం బాటిళ్లు సీజ్

*గూడూరు, జూలై 23, ప్రభాతవార్త*

మండలంలోని లక్ష్మీపురం, పాటిమీదితండా గ్రామాలలో ఆదివారం ఉదయం గూడూరు పోలీసులు కార్డాన్ సెర్చ్ నిర్వహించారు. ఆదివారం రోజు పోలీసులతోనే తెల్లవారిన ఆ గ్రామాల్లో ఇంటింటి సోదాలు చోటు చేసుకున్నాయి. బెల్టు షాపులపై, గుడుంబా తయారీ, విక్రయ కేంద్రాలపై పోలీసులు దాడులు జరిపారు. గుడుంబా తయారు చేసేందుకు సిద్దంగా ఉంచిన బెల్లం పానకం ధ్వంసం చేసి కాచి అమ్మకానికి సిద్దంగా ఉంచిన గుడుంబాను పట్టుకున్నారు. అక్రమంగా నిల్వ ఉంచిన నల్లబెల్లం, పటికను స్వాధీనపరచుకున్నారు. సరైన పత్రాలు లేకుండా ఉన్న ద్విచక్రవాహనాలు, మోటారు వాహనాలను గుర్తించి సీజ్ చేసారు. అనంతరం గ్రామస్తులను సమావేశ పరచి కౌన్సిలింగ్ ఇచ్చారు. గ్రామాల్లో శాంతి భద్రతలకు భంగం కలిగించే పనులు, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు, అక్రమ వ్యాపారాలకు పాల్పడవద్దని సూచించారు. యువత చెడు మార్గల బాట పట్టకుండా సామాజిక సేవాభావంతో గ్రామాల్లో పని చేయాలన్నారు. కార్డన్ సెర్చ్‌కు సంబంధించిన వివరాలను ఎస్ఐ రాణాప్రతాప్ ఈ సందర్భంగా మీడియాకు వెల్లడించారు. ఈ రెండు గ్రామాల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహించి బెల్టు షాపుల్లో నిల్వ ఉంచిన 53 బీర్ బాటిళ్లు, 48 మద్యం బాటిళ్లు సీజ్ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా సరైన పత్రాలు లేకుండా ఉన్న 26 ద్విచక్రవాహనాలతో పాటు ఓ కారును కూడా సీజ్ చేసినట్లు తెలిపారు. గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి గుడుంబా కాచేందుకు సిద్దంగా ఉంచిన 2వేల లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 35 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నామన్నారు. గుడుంబా విక్రయదారులకు అమ్మిందేకు దుకాణాలలో అక్రమంగా నిల్వ ఉంచిన 5 క్వింటాళ్ల నల్ల బెల్లం, 15 కేజీల పటిక పట్టుకొని పులువురిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్డన్ సెర్చ్‌లో గూడూరు, కొత్తగూడ, గంగారం ఎస్ఐలు రాణాప్రతాప్, నగేష్, దిలీప్, పిఎస్ఐ వంశీధర్‌లతో పాటు ముగ్గురు ఎఎస్ఐలు, 5గురు హెచ్‌సిలు, 24 మంది కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మొదలైన పీర్ల సందడి

*గూడూరు, జూలై 23, ప్రభాతవార్త*

మొహర్రం మాసం ప్రారంభమైన క్రమంలో గూడూరులో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా పీర్ల సందడి మొదలైంది. ఈ నెల 20న పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో ఉన్న పీర్ల చావిడి నుండి సవారీలను బయటకు తీసి ఈ వేడుకలను ప్రారంభించారు. మొహర్రం మాసంలో నెల పొడుపు చూసింది మొదలు ప్రారంభించి నిర్వహించే పీరీల పండుగ తొమ్మిది రోజుల పాటు డప్పు చప్పుళ్ల మధ్య, సవారీల పూనకాల మధ్య ఘనంగా జరుగుతుంది. తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి కలిగించిన అస్సైదులా హోరతి...కాళ్ల గజ్జెల సమ్మతి అనే పాటకు ప్రాణం పోసిన ఈ పండుగ అంటే తెలియని వారు ఉండరు. మొహర్రం మాసం ఆరంభం సందర్భంగా ఈనెల 19 రాత్రి నెల పొడుపును చూసి ఆ తెల్లవారి ఉదయం చావడి ప్రాంగణంలో నిర్వాహకులు గుండం ఏర్పాటు చేసారు. అదేరోజు రాత్రి చావడిలో భధ్రపరచి ఉంచిన పీరీలను బయటకు తీసి పీర్ల పండుగను ప్రారంభించారు. పండుగలో భాగంగా ఈనెల 22న సవారీలకు మూడొద్దుల మట్కీలను సమర్పించారు. ప్రతిరోజు దినమంతా పీర్లను గ్రామాల్లో ఊరేగిస్తూ రాత్రి చావడి ప్రాంగణంలో ఉన్న గుండం వద్ద నృత్యాలు చేస్తున్నారు. గ్రామాలలో పీర్ల ఊరేగింపు సందర్భంగా మొక్కులున్న వారు తమ మొక్కులు చెల్లించుకుంటూ మట్కీలు సమర్పిస్తారు. ఇదిలా ఉండగా 24, 26, 28 తేదీల్లో చావడి వద్ద మట్కీల పేరుతో సవారీలకు నైవేద్యం సమర్పిస్తారని నిర్వాహకులు తెలిపారు. తొమ్మిది రోజుల పాటు ఈ విధంగా జరిగే ఉత్సవాలు పీరీల నిమజ్జనంతో ముగుస్తాయని, ఈనెల 29న ఉదయం రడం మట్కీలు సమర్పించి చావిడి ముందు గుండం పూడ్చి మేకను బలిస్తారని అదే రాత్రి పీర్లను నిమజ్జనం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 29న మొహర్రం పండుగ వరకు గ్రామాల్లో పీర్ల ఊరేగింపు సందడి నెలకొననుంది. సవారీలను ఎత్తుకున్న వారు డప్పు చప్పుళ్లకు అనుగుణంగా నృత్యం చేస్తూ, పూనకాలతో ఊగుతూ వీధుల్లో తిరుగుతున్న క్రమంలో పిల్లలు కూడా ఈ సందడిలో పాలు పంచుకుంటున్నారు. కేరింతలు కొడుతూ నృత్యాలు చేస్తున్నారు. మరో వారం రోజుల పాటు ఈ పీర్ల వేడుక గ్రామాల్లో సందడి చేయనుంది.



# పనిముట్లతో పంచాయతి కార్మికుల మౌన ప్రదర్శన

*గూడూరు, జూలై 23, ప్రభాతవార్త*

తమకు ఉద్యోగ భధ్రత కల్పిస్తూ కనీస వేతనాలు అమలు చేయాలన్న డిమాండ్‌తో పంచాయతి ఉద్యోగులు, కార్మికులు గూడూరులో నిర్వహిస్తున్న సమ్మె ఆదివారం నాటికి 18వ రోజుకు చేరుకుంది. మండల పరిషత్ కార్యాలయం సమీపంలో జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన శిబిరంలో ప్రతిరోజు మాదిరిగానే ఆదివారం కూడా పంచాయతి కార్మికులు బైఠాయించి తమ సమ్మెను కొనసాగించారు. సమ్మెలో భాగంగా వివిధ రూపాల్లో నిరసనలు తెలుపుతున్న క్రమంలో ఆదివారం సమ్మె శిబిరం వద్ద పని ముట్లను ( పారిశుద్యం, మంచినీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణకు ఉపయోగించే సామాగ్రి) ప్రదర్శించి మౌన దీక్ష చేపట్టారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు. ప్రభుత్వం వెంటనే తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ నినదించారు. ఈ సందర్భంగా జెఎసి గూడూరు మండలశాఖ ప్రతినిధులు బత్తుల వెంకటయ్య, ఎండి మొయినొద్దీన్‌లు మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్యం, పచ్చదనం కొరకు శ్రమిస్తున్న పంచాయతి కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలన్నారు. పల్లె ప్రగతి ద్వారా ప్రభుత్వానికి పేరు తెచ్చే కార్యక్రమంలో పంచాయతి కార్మికులదేనన్న విషయాన్ని గుర్తించాలన్నారు. స్వల్ప వేతనాలతో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 39 గ్రామపంచాయతిలకు చెందిన 150 మంది కార్మికులు






## గోపాల్‌రెడ్డిని పరామర్శించిన శశిధర్‌రెడ్డి

*అనంతగిరి, జూలై 23 ప్రభాతవార్త*

మండల పరిధిలోని శాంతినగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గునుకుల గోపాల్‌రెడ్డి ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ కోదాడ నియోజకవర్గ మాజీ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి ఆదివారం వారి నివాసానికి వెళ్లి గోపాల్‌రెడ్డిని పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహాలు పాటిస్తూ మందులు క్రమం తప్పకుండా మెరుగైన ఆరోగ్యం పొందాలని సూచించారు. ఆయన వెంట అనంతగిరి, చిలుకూరు జడ్పీటీసిలు కొణతం ఉమా శ్రీనివాస్‌రెడ్డి, బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, గ్రామ సర్పంచ్ బద్దం కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు కాకనూరి నారాయణరెడ్డి, కొత్త వెంకటరెడ్డి, మారగాని వెంకన్న, కరిషె రమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ కరిషె దాసు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కరిషె పిచ్చయ్య తదితరులు ఉన్నారు.

## వికలాంగు ఫించన్ పెంపు హర్షణీయం

*నడిగూడెం, జూలై 23 ప్రభాతవార్త*

రాష్ట్రంలోని దివ్యాంగులకు ఫించన్లు రూ. 1000 అదనంగా పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు గురవయ్య, కృష్ణమూర్తి అన్నారు. ఇంతకు ముందు దివ్యాంగులకు నెలకు రూ. 3016 ఫించన్ చెల్లించగా ప్రస్తుతం రూ. 1000 పెంచి రూ. 4016 ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు. దివ్యాంగుల ఇబ్బందులను గురించి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సమర్ధనీయమన్నారు. జూలై నుండి పెంచిన ఫించన్లు అమలులోకి రానున్నాయి.

## యువత ఎన్ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్‌కు సహకరించాలి

*గూడూరు, జూలై 23, ప్రభాతవార్త*

నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ (ఎన్ఎఫ్‌హెచ్‌సి) ఫౌండేషన్ ఉచిత సేవ కార్యక్రమంలో యువత, విద్యార్థులు భాగస్వాములై దేశ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని ఆ సంస్థ వ్యవస్థాపకులు, టెలీకాం సీనియర్ రీసెర్చ్ ఇంజనీయర్ మూడావత్ మోహన్ కోరారు. ఈమేరకు ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ స్థిరమైన అభివృద్దే లక్ష్యంగా దేశమంతటా నాణ్యమైన విద్యను విద్యార్థులందరికీ అందాలని, యువతకు సరైన శిక్షణ, మార్గనిర్దేశనం చేస్తూ పది సంవత్సరాలుగా తమ సంస్థ వివిధ రకాలుగా ప్రయత్నిస్తున్నదన్నారు. ముఖ్యంగా పేద విద్యార్థులకు అన్ని రకాలుగా సహాయం చేస్తూ వారిని విద్యలో ముందుకు తీసుకువెళ్లే దిశగా ఫౌండేషన్ కృషి చేస్తున్నదన్నారు. ఇందులో భాగంగా 7వ తరగతి నుండి ఇంటర్మీడియట్ స్థాయి వరకు విద్యార్థులకు ఐఐటి, జెఇఇ శిక్షణను అన్‌లైన్ ద్వారా ఆయా విభాగాల్లో నిపుణులైన వారి సహకారంతో ట్యూషన్లు, మోటివేషన్ తరగతులు, కెరీర్ కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా సివిల్ సర్వీసెస్, గ్రూప్స్, పోలీస్ మొదలైన ఉద్యోగాలకు సిద్దమవుతున్న నిరుద్యోగ యువతకు ఆయా శాఖల్లో పని చేస్తున్న, పదవీ విరమణ చేసిన వారితో శిక్షణ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువత, నిరుపేద విద్యార్థులు తమ ఫౌండేషన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ ఫౌండేషన్ విద్యార్థులకు, నిరుద్యోగులకు సాయమందించడం వరకే పరిమితం కాకుండా గ్రామాల అభివృద్ధి చైతన్యం ద్వారా మాత్రమే జరుగుతుందని గుర్తించి ఇందుకొరకు ఆన్‌లైన్, లోకల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్, లైబ్రరీ డెవలప్‌మెంట్ ఈవెంట్స్ మొదలైన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అనాథ, పేద విద్యార్థుల చదువు కొరకు, నిరుద్యోగుల ఉద్యోగాన్వేషణకు ఆర్థిక సహాయం కూడా అందిస్తున్నట్లు మోహన్ తెలిపారు. తమ ఫౌండేషన్ ద్వారా దేశానికి సేవలందించేందుకు ఆసక్తిగల యువకులు, ఉన్నత విద్యావంతులు, ఉద్యోగులు ఫౌండేషన్ జాతీయ ప్రధాన కన్వీనర్ సంతోష్‌ను 9793042260 నంబర్ ద్వారా సంప్రదించవచ్చని మోహన్ తెలిపారు.

# పడిగాపురం గ్రామస్తులకు కాజ్వే ప్రమాదకరం!

### జంపన్నవాగుపై ఉధృతంగా ప్రవహిస్తున్న పడిగాపురం కాజ్వే వాగు దాటాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిందే. పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్న ఐడీ అధికారులు

**మేడారం, ప్రభాతవార్త :**
ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లాలోని మేడారం సమీపంలో ప్రవహిస్తున్న జంపన్నవాగు ప్రవాహం రోజురోజుకు పెరిగిపోతుంది. కుండపోతగా వర్షాలు కురుస్తుండగా అడవిలో కురుస్తున్న కుండపోత వర్షాలకు వాగు ప్రవాహం పెరిగింది. నార్లాపురం సమీపంలోని జంపన్నవాగుపై నిర్మించిన కాజ్వే పొంగి ప్రవహిస్తుంది. సమీపంలోని ఎలుబాక, పడిగాపురం, గ్రామాల ప్రజలు ఈ కాజ్వే దాటి వెళ్తేనే నిత్యావసర సరుకులు కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. కాజ్వే పొంగి ప్రవహించడంతో దాటలేకపోతున్నారు. అత్యవసరమైన పనుల కోసం గ్రామస్తులంతా ఏకమై ఒకరి చేతులు ఒకరు పట్టుకుని గుంపుగా కొట్టుకుపోకుండా ప్రమాదకరంగా ప్రవహిస్తున్న కాజ్వే వరద నుండి అవతలికి దాటి వెళ్తున్నారు. నిత్యావసర పనులు ముగించుకుని గ్రామానికి చేరుకునేందుకు కాజ్వే వద్దకు వచ్చి వరదలోనుండి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని దాటి ఇళ్ళు చేరుకుంటున్నారు. వర్షాకాలం ముగిసే వరకు కూడా ఇదే పరిస్థితి నెలకొంటుందని నార్లాపురం సర్పంచ్, సిద్దబోయిన చిన్నక్క, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శివరాజు మరికొందరు గ్రామస్తులు కాజ్వేను సందర్శించి విలేకర్లతో మాట్లాడారు. శతాబ్దాల కాలంగా ఈ కాజ్వేను పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. హైవే అదికారులు దృష్టి పెట్టి ఇప్పటికైనా కాజ్వేపై ఎత్తైన వంతెన నిర్మించాలని అదికారులను కోరారు.





# రెండు నెలల్లో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలి

### కూడా చైర్మన్ సుందర్ రాజు యాదవ్



**కమలాపూర్ జూలై22 ప్రభాతవార్త:**
కమలాపూర్ మండల కేంద్రంలోని గౌడ కమ్యూనిటీ హాల్, పద్మశాలి కమ్యూనిటీ హాల్, మార్కండేయ భవనం, పెద్దమ్మ గుడి నిర్మాణ పనులను రెండు నెలలు నిర్మాణాలు పూర్తి చేయాలని కుడా చైర్మన్ సుందర రాజు యాదవ్ కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ మేరకు ఆయా నిర్మాణాలను ఆదివారం కోటి 70 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించి నాణ్యతతో కూడిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా గౌడ కమ్యూనిటీ హాల్ పనులు రెండు నెలల లోపే కంప్లీట్ చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని లేనిపక్షంలో కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కుడా చైర్మన్ కు పద్మశాలి కుల సంఘ భవనం కంప్లేట్ కావడానికి మరిన్ని అదనపు నిధులు మంజూరు చేయాలని పద్మశాలి సంఘ సభ్యులు వినితపత్రం అందజేయగా సానుకూలంగా స్పందించిన ఆయన అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కూడా డిఈ రఘు, ఎఈ జలాల్, గౌడ సంఘం అధ్యక్షులు పెరుమాళ్ళ పరశురాములు గౌడ్, ఉపాధ్యక్షులు మంద అశోక్ గౌడ్, కోశాధికారి పబ్బు రమేష్ గౌడ్, డైరెక్టర్లు కునూరి రంజిత్ కుమార్ గౌడ్, జక్కు రాజు గౌడ్, పచ్చిమట్ల రాజేష్ గౌడ, మార్క అశోక్ గౌడ్, బాలసాని రమేష్ గౌడ, జేరిపోతుల పుల్లయ్య గౌడ, కమలాపూర్ పద్మశాలి అభివృద్ధి కమిటీ సభ్యులు మార్గం బిక్షపతి, ప్రధాన కార్యదర్శి పులికంటి రాజేందర్, సభ్బులు వెల్ది రాఘవులు, తవటం సుధాకర్, పులికంటి ప్రభాకర్, కాంట్రాక్టర్ విజయ వర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చెరువులను తలపిస్తున్న ప్రధాన రహదారులు

### వరినాట్లు వేసి నిరసన తెలిపిన యూత్ కాంగ్రెస్ రోడ్లు బాగు చేసి బాధలను తీర్చాలని డిమాండ్




**కాటారం, జూలై 23, ప్రభాతవార్త**
అధిక లోడ్‌లతో ఇసుక, బొగ్గు లారీల ద్వారా ప్రధాన రహదారులన్నీ గుంతలుగా మారి చెరువులను తలపిస్తున్నాయని, దీంతో అనేకమంది ప్రయాణీకులు ప్రమాదాల భారీన నిత్యం పడుతున్నారని యూత్ కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఆదివారం కాటారం మండలంలోని కాటారం-మంథని ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను వెంటనే పూడ్చివేయాలని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. ధన్వాడ నుండి శంకరాంపల్లి మార్గమధ్యలో గల ప్రధాన రహదారిపై భారీ గుంతలు ఏర్పడడం వల్ల అనేకమంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈరహదారి నుండి మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్, కరీంనగర్, వరంగల్ తదితర ప్రాంతాల నుండి అనేకమంది నిత్యం వేలాది వాహనాలతో రహదారిపై వెళ్తున్న క్రమంలో రాత్రి సమయంలో ఈయొక్క గుంతలు ఏర్పడకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగడంతో పాటు వాహనాలు చెడిపోవడం, గుంతలలో నీరు నిల్వడంతో కొత్తగా వచ్చే వాహనదారులకు గుంతలు తెలువకపోవడంతో గుంతలో పడి వాహనాలు చెడిపోవటంతో వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదేవిధంగా ప్రధాన రహదారిపై బైటాయించి నిరసన తెలుపుతున్న క్రమంలో పోలీసులు జోక్యం చేసుకొని ఆర్అండ్‌బి అధికారులతో ఫోన్‌లో మాట్లాడించగా రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో గుంతలను పూడ్చివేస్తామని హామీ ఇవ్వడంతో నిరసన కార్యక్రమాన్ని విరమించినట్లు తెలిపారు. గతంలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు లారీలని అదుపు చేయాలని, ఈప్రాంతంలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని అదుపు చేసి ప్రజల ప్రాణాలు కాఆపడాలని, రోడ్లను బాగు చేసి గుంతలను పూడ్చాలని సంబంధిత మంత్రులకు, అధికారులకు అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందని, యూత్ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈనిరసన కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, సర్పంచ్‌లు అంగజాల అశోక్ కుమార్, జంగిలి నరేష్, కోడి రవికుమార్, పట్టణ అధ్యక్షుడు పసుల మొగిలి, శంకరాంపల్లి ఉపసర్పంచ్ తిరుపతి, ధన్వాడ యూత్ గ్రామశాఖ అధ్యక్షుడు శ్రావణ్, చీటూరి మహేష్ గౌడ్, శ్రీధర్, మేడిపల్లి కిరణ్, బానోత్ రాజ్ నాయక్, జాడీ రాజేష్, తిప్పల నరేష్, కొనపర్తి తిరుపతి యాదవ్, కొండ రామకృష్ణ, పసుల రాంసి రేవంత్, వెంకట్రాజం, జంగిలి సురేష్, ఎండి కుదురత్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘం కమ్యూనిటి హాల్ భవనం మంజూరు చేసిన ఎమ్మెల్సీ



**చిల్పూర్, జూలై 23 ప్రభాతవార్త :**
మండలంలోని క్రిష్ణాజీగూడెం గ్రామ మహిళలు ఆదివారం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారికి తక్షణమే రూ.10లక్షలతో మహిళా సంఘం కమ్యునిటిహాల్ భవనం నిర్మాణంకోసం కృషిచేస్తానని ఎమ్మెల్సీ కడియంశ్రీహరి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సాదం నర్సింహులు, మాజీ ఎంపీటీసీ రాజహంస మల్లారెడ్డి, సీఎలు రజిత మాధవి, మాజీ సర్పంచ్ చేరాలు ఎర్రబెల్లి శ్రీను, భీమన్న, మహిళ అధ్యక్షురాలు సాదం శైలజ, మహిళా సభ్యులు, పార్టీ శ్రేణులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎం రాధిక

### వరంగల్, హన్మకొండ జిల్లాల తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘంచే సన్మానం ఎంపిపిఎస్ ఎర్రబెల్లి ఉపాధ్యయుల, విద్యార్థుల అభింనదన శుభాకాంక్షలు

**వేలేరు జూలై22 ప్రభాతవార్త:**
వరంగల్, హన్మకొండ జిల్లాల తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపస్) ఎంపిపిఎస్ ఎర్రబెల్లి ఉపాధ్యయుల మూల రాధిక ను జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులగా ఎంపికచేసి ఆదివారం ఘణంగా సన్మానించారు. యుఖ్యఅతిథిగా హాజరైన ఉపాధ్యాయ ఎమ్మెల్సి ఏవిఎస్ రెడ్డి, భాస్కర యోగి, హన్మకొండ జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి రాధ చేతులమీదుగా టి.పి.ఎస్ రాష్ట్ర, జిల్లా బాద్యుల సమక్షంలో రాధికకు అవార్డ్ అందజేసి సన్మానించారు. శ్రీ గురుపూజోత్సవం (వ్యాసపౌర్ణమి) సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపిఎస్ ఎర్రబెల్లి ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిఆర్పి మొగిలిచెర్ల శ్రీనివాస్ తో పాటు పలువురు రాధికకు శుభాకాంక్షలు తెలిపారు.

